


www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 23 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 1 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఆరంభ వేడుకలు షురూ..

బాలీవుడ్ హీరోల డాన్స్‌లు, రెహమాన్ పాటలతో హోరెత్తిన చెపాక్




## గ్రూప్-1 అభ్యర్థులకు అలర్ట్..

### తప్పుల సవరణకు నేటి నుంచి ఛాన్స్!




**హైదరాబాద్, మార్చి 22 (అక్షరం న్యూస్):** గ్రూప్-1 దరఖాస్తులలో దొర్లిన తప్పుల సవరణకు టీఎస్‌పీఎస్సీ అవకాశం కల్పించింది. శనివారం ఉదయం 10 గంటల నుంచి ఈ నెల 27వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఈ ఎడిట్ ఆప్షన్ కల్పించింది. ఈ విషయాన్ని టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ శుక్రవారం ప్రకటించారు. గ్రూప్-1 ఉద్యోగాల కోసం చేసుకున్న దరఖాస్తుల్లో పేరు, పుట్టిన తేదీ, జెండర్, విద్యార్హతలు, ఫొటో, సంతకం వంటి వాటిలో ఏమైనా తప్పులు ఉన్నట్లు గుర్తిస్తే వాటిని ఈ నెల 27వ తేదీ వరకు సరి చేసుకోవచ్చని ఈ సందర్భంగా నవీన్ నికోలస్ తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ఫిబ్రవరి 19వ తేదీన టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఫిబ్రవరి 23వ తేదీ నుంచి మార్చి 14వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించింది. అయితే చివరి రోజు సర్వర్ మొరాయించడంతో చాలామంది దరఖాస్తు చేసుకోలేకపోయారు. ఫలితంగా 14వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు కేవలం 2.7 లక్షల దరఖాస్తులే వచ్చాయి. దీనిపై అభ్యర్థుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఈ నెల 16వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు గడువు పొడిగిస్తూ టీఎస్‌పీఎస్సీ సెక్రటరీ నవీన్ నికోలస్ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో దరఖాస్తుల గడువు ముగిసేసరికి 4.03 లక్షల దరఖాస్తులు వచ్చాయి. కాగా, గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షను జూన్ 9వ తేదీన, మెయిన్స్ పరీక్షను అక్టోబర్ 21వ తేదీన నిర్వహించనున్నారు.

మిగతా 2లో..

### రూ.8.99 కోట్ల విలువైన..90 కిలోల నిషేధిత

## డ్రగ్స్ పట్టివేత

### బొల్లారంలో తయారీ.. విదేశాలకు విక్రయం

**హైదరాబాద్, మార్చి 22 (అక్షరం న్యూస్):** మానవ మెదడు, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే నిషేధిత మత్తు మందును తయారు చేసి.. విదేశాలకు ఎగుమతి చేస్తున్న ఫార్మా కంపెనీపై ఔషధ నియంత్రణ సంస్థ, ఎక్సైజ్ అధికారులు దాడులు చేశారు. ఆ కంపెనీ నుంచి రూ.8.99 కోట్ల విలువైన 90.40 కిలోల డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇంటర్‌పోల్ సమాచారంతో గురు, శుక్రవారాల్లో ఈ సోదాలు జరిగాయి. ఔషధ నియంత్రణ సంస్థ డైరెక్టర్ జనరల్ కమలాసన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఐడీఏ బొల్లారంలోని పీఎసఎన్ మెడికేర్ కంపెనీలో నిషేధిత 3-మిథైల్‌మెత్కాథినోన్(3-ఎంఎంసీ)/మెటాఫెడ్రోన్‌ను తయారు చేస్తున్నారు. దీనిని సిగరెట్ ప్యాకెట్లలో పెట్టి ఐరోపా వంటి దేశాలకు భారీ మొత్తంలో ఎగుమతి చేస్తున్నారు. పదేళ్లుగా ఈ దందా నడుస్తోందని అధికారులు గుర్తించారు. డ్రగ్‌ను తయారు చేస్తున్న పీఎసఎన్ మెడికేర్ డైరెక్టర్ కస్తూరిరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు.



మిగతా 2లో..

## సుప్రీంకోర్టులో పిటిషన్‌ను వెనక్కి తీసుకున్న కేజ్రీవాల్



### నాగర్‌కర్నూల్, మెదక్ ఎంపీ స్థానాలకు

## అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్



**హైదరాబాద్, మార్చి 22 (అక్షరం న్యూస్):** మరో రెండు పార్లమెంట్ స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులను ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మెదక్ ఎంపీ అభ్యర్థిగా మాజీ ఐఏఎస్ పీ వెంకట్రామిరెడ్డిని బరిలో దించుతున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. భువనగిరి, నల్లగొండ, సికింద్రాబాద్, హైదరాబాద్ ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ఇంకా ప్రకటించలేదు. త్వరలోనే ఈ నాలుగు స్థానాలకు కూడా అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. మహబూబ్‌నగర్ నుంచి మన్నె శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ నుంచి వినోద్ కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్ కుమార్, ఖమ్మం నుంచి నామా నాగేశ్వర్ రావు, చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత, మల్కాజ్‌గిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ నుంచి ఆత్రం సక్కు, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్, వరంగల్ నుంచి కడియం కావ్య పోటీ చేయనున్నారు.

## ఇండియన్ హైస్పీడ్ రైలు వచ్చేసింది..

**హైదరాబాద్, మార్చి 22 (అక్షరం న్యూస్):** కొన్ని సంవత్సరాలుగా మనదేశంలో రైల్వేలను అభివృద్ధి చేయడంపైనే భారత ప్రభుత్వం దృష్టిసారించింది. వందేభారత్, అమృత్ భారత్.. ఇలా రకరకాల పేర్లతో అత్యాధునిక సౌకర్యాలున్న రైళ్లను ప్రయాణికులకు పరిచయం చేస్తోంది. బుల్లెట్ రైళ్లు నడపడానికి ముందుగా సెమీ హైస్పీడ్ రైళ్లను నడిపిస్తోంది. ఇప్పటికే సరకు రవాణా చేస్తున్న గూడ్స్ రైళ్ల వేగం కూడా పెరిగింది. ప్రయాణికుల సూపర్ ఫాస్ట్ రైళ్ల వేగం గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వరకు ఉంది. దీన్ని 130 కిలోమీటర్లకు పెంచబోతున్నారు. అలాగే తేజస్ రాజధాని రైళ్ల వేగం గంటకు 140 కిలోమీటర్లుగా ఉంది.

న్యూఢిల్లీ నుంచి బయలుదేరి విమానవేగంతో దూసుకుపోయే తేజాస్ రైలు ముంబయి వరకు నడుస్తుంది. వేగంతోపాటు సకల సౌకర్యాలకు ఈ రైలు నిలయం. ఇందులో క్యాటరింగ్ సౌకర్యం అద్భుతంగా ఉంటుంది. ముంబయి నుంచి ఢిల్లీకి ప్రయాణించే 1400 కిలోమీటర్ల దూరంలో కేవలం ఆరు స్టేషన్లలో మాత్రమే ఆగుతుంది.

మిగతా 2లో..



## ఏసీబీకి చిక్కిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా




## నలుగురు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు..



# ఆరంభ వేడుకలు షురూ..

**చెన్నై, మార్చి 22 (అక్షరం న్యూస్):**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ పదిహేడో సీజన్ మరికొన్ని గంటల్లో షురూ కానుంది. 295 రోజుల తర్వాత వచ్చిన ఈ క్రికెట్ పండుగలో ఫ్యాన్స్‌ను అలరించేందుకు స్టార్ ఆటగాళ్లు సిద్ధమయ్యారు. దాంతో, ఈ మెగా టోర్నీ ఆరంభ వేడుకల్ని బీసీసీఐ గట్టిగా ప్లాన్ చేసింది. బాలీవుడ్ హీరోలు అక్షయ్ కుమార్ టైగర్ ష్రాఫ్‌లు జాతీయ జెండాతో ఎంట్రీ ఇచ్చారు. కండ్లు మిరుమిట్లు గొలిపే విద్యుత్ వెలుగుల్లో బాలీవుడ్ పాటలకు హుషారుగా స్టెప్పులేశారు.

వార్' సినిమాలోని 'జై జై శివ శంకర్', దేశీ బాయ్స్ పాటకు అక్షయ్, టైగర్‌లు ఇరగదీసే నృత్యంతో స్తూ స్టేడియాన్ని హోరెత్తించారు. ఆ తర్వాత స్వరమాంత్రికుడు ఏఆర్ రెహమాన్, సింగర్ సోనీ నిగమ్‌లు తమ మ్యాజిక్‌తో మాయ చేశారు. రెహ్మాన్ 'మాతుజే సలామ్' పాట అందుకోగానే స్టేడియం ఊగిపోయింది.

ఆ తర్వాత మోహిత్ చౌహన్, నీతూ మోహన్‌లు మైక్ అందుకున్నారు. హుషారెత్తించే పాటలతో ఫ్యాన్స్‌ను సంగీత ప్రపంచంలో ఓలలాడించారు. అనంతరం రెహమాన్‌తో కలిసి అందరూ 'స్లమ్ డాగ్ మిలియనీర్' సినిమాలోని 'జయహో' పాట పాడారు. దాంతో స్టేడియంలోని అభిమానులంతా జయహో అంటూ గొంతు కలిపారు. ఐపీఎల్ ఆరంభ పోరు కావడంతో చెపాక్ స్టేడియం ఆర్సీబీ, సీఎస్కే అభిమానులతో కిక్కిరిసిపోయింది. ఇంకెందుకాలస్యం ఐపీఎల్ ఆరంభ సీజన్ వేడుకల్ని స్టార్ స్పోర్ట్స్ 1, జియో సినిమా యాప్‌లో లైవ్‌గా చూసేయండి మరి.

విజయోత్సాహం ఎవరిదో..?

ఐపీఎల్ ఆరంభ పోరులో డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్లు టోర్నీ అమీతుమీ తేల్చుకోనున్నాయి. చెపాక్ స్టేడియంలో రాత్రి 8:00 గంటలకు మ్యాజ్ జరుగనుంది. రుతురాజ్ గైక్వాడ్ సారథిగా తొలి మ్యాచ్ ఆడనుండగా.. విజయంతో టోర్నీని ఆరంభించాలని ఆర్సీబీ భావిస్తోంది. ఒకవైపు ఐదుసార్లు చాంపియన్.. మరోవైపు మూడుసార్లు ఫైనలిస్ట్. ఐపీఎల్ చరిత్రలో రెండు జట్లు హేమాహేమీలే. స్టార్లకు కొదవలేని సమఉజ్జీల పోరులో విజయం ఎవరిని వరిస్తుంది? అనేది మరికొన్ని గంటల్లో తేలిపోనుంది.

## సుప్రీంలో కవితకు ఎదురుదెబ్బ



ఢిల్లీ: సుప్రీంకోర్టు లో ఎమ్మెల్సీ కవిత కు ఎదురుదెబ్బ తగిలింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టునే ఆశ్రయించాలని సుప్రీం ధర్మాసనం సూచించింది. తన అరెస్ట్ చట్టవిరుద్ధమంటూ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం విచారణ నిర్వహించింది. రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించి కవిత లేవనెత్తిన అంశాలను గతంలో విజయ్ మదన్ లాల్ కేసుకు సుప్రీం ధర్మాసనం జత చేసింది. రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలను మాత్రమే విచారణ జరుపుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.

బెయిల్ తాము ఇవ్వలేమని, ఎవరైనా కింది కోర్టును మొదట ఆశ్రయించాల్సిందేనని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. 6 వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లాలని పిటిషనర్‌కు సూచించింది. బెయిల్ తాము ఇవ్వలేమని, ఎవరైనా కింది కోర్టును మొదట ఆశ్రయించాల్సిందేనని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. కవిత కేసు జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. కవిత తరపున కపిల్ సిబల్ వాదనలు వినిపించారు.

కాగా.. ఈడీ అరెస్టును సవాల్ చేస్తూ కవిత పిటిషన్ దాఖలు చేశారు. క్రిమినల్ ప్రొసీడింగ్స్ క్వాష్ చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలైంది. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై ఇవాళ విచారణ జరిగింది. ఇదే కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను సైతం ఈడీ అరెస్టు చేసింది. కేజ్రీవాల్ అరెస్ట్ పై అత్యవసర విచారణకి సుప్రీంకోర్టు అంగీకరించింది.

## సుప్రీంకోర్టులో పిటిషన్‌ను వెనక్కి తీసుకున్న కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, మార్చి 22 (అక్షరం న్యూస్)**

మద్యం పాలసీ కేసులో తన అరెస్టును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తాజాగా ఉపసంహరించుకున్నారు . అంతకు ముందు కేజ్రీవాల్ పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు అంగీకరించిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ బేలా ద్వివేదిలతో కూడిన ప్రత్యేక త్రిసభ్య ధర్మాసనం విచారణ జరుపుతుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ వెల్లడించారు.

అయితే, ఈ విచారణ ట్రయల్ కోర్టులో రిమాండ్ ప్రొసీడింగ్స్‌తో క్లాష్ అవుతుందని కేజ్రీవాల్ తరపు లాయర్లు అత్యున్నత న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. దీని కారణంగా పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతించాలని కోరారు. ట్రయల్ కోర్టు తీర్పునకు అనుగుణంగా మరో పిటిషన్‌తో సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నట్లు వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సర్వోన్నత న్యాయస్థానం పిటిషన్ ఉపసంహరణకు అనుమతిచ్చింది.

## 1వ తేదీ నుంచి యాసంగి ధాన్యం కొనుగోళ్లు

**75.20 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణే లక్ష్యం..**

**రాష్ట్రవ్యాప్తంగా 7,149 కొనుగోలు కేంద్రాలు**

**సెప్టెంబరు 30 వరకు మిల్లింగ్ చేసి బియ్యమివ్వాలి..**

**పౌర సరఫరాల కమిషనర్ డీఎస్ చౌహాన్**



హైదరాబాద్, మార్చి 22: యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లకు ముహూర్తం ఖరారైంది. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ప్రారంభిస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా 7,149 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, 75.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. కనీస మద్దతు ధర(ఎమ్మెస్పీ)కు ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ మేరకు యాసంగి ధాన్యం సేకరణపై వివిధ జిల్లాల అడిషనల్ కలెక్టర్లు, ఎఫ్ఐసీ అధికారులు, పౌర సరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్, పోలీసు శాఖల అధికారులతో శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. ఈ సీజన్‌లో రాష్ట్రంలో 66 లక్షల ఎకరాల్లో వరి సాగవ్వగా 121 మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా అని చౌహాన్ పేర్కొన్నారు. ఇందులో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు 75లక్షల టన్నుల పైచిలుకు ధాన్యం వస్తుందని అంచనా అన్నారు. గతేడాది కంటే ఈసారి కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచినట్లు వెల్లడించారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి సెప్టెంబరు 30 వరకు(ఆరు నెలల వ్యవధిలో) మిల్లింగ్ మొత్తం పూర్తి చేసి కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) డెలివరీ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీఎంఆర్ బకాయిలు 30 లక్షల మెట్రిక్ టన్నులు ఉండడంపై అధికారులను ప్రశ్నించారు.

అప్పులు, వడ్డీ భారం దృష్ట్యా సకాలంలో సీఎంఆర్ డెలివరీలు, బకాయిల రికవరి జరగాలని ఆదేశించారు. ఇక,? రైస్‌మిల్లర్లు, రేషన్ డీలర్లు, ఇతరత్రా ప్రైవేటు వ్యక్తులెవరూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనిపించకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ సిబ్బంది మినహా ఇతర వ్యక్తులు ఎవరైనా కొనుగోలు కేంద్రాల్లో కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎఫ్‌సీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ధాన్యం సేకరణ చేయాలని, ఇష్టారాజ్యంగా తరుగు తీసి రైతులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులకు స్పష్టం చేశారు. గతేడాదికి సంబంధించి 35లక్షల టన్నుల ధాన్యాన్ని టెండర్ల ప్రక్రియలో విక్రయించామని, తక్షణమే ధాన్యం లిఫ్టింగ్ చేయించాలని అధికారులను ఆదేశించారు. కాగా, పాత ధాన్యం నిల్వలు ఎక్కడైనా ఉండి, నాణ్యత ఉంటే మిల్లింగ్ చేసిస్తే తీసుకుంటామని తెలిపారు. ధాన్యం, బియ్యంలో నాణ్యత లేకపోతే సీఎంఆర్ తీసుకునేది లేదని, ఇతర రాష్ట్రాల పీడీఎస్ అవసరాలకు పంపిస్తే తెలంగాణ బ్రాండ్ దెబ్బతింటుందన్నారు. నాణ్యత లేని బియ్యాన్ని తెలంగాణ ప్రజల ఆహార అవసరాలకు సరఫరా చేయలేమన్నారు.



## రైతులకు ఎకరాకు రూ.15వేల నష్టపరిహారం

**మైనంపల్లి రోహిత్**



మెదక్ : ఇటీవల మెదక్ నియోజకవర్గంలోని నిజాంపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో భారీ గాలులతో వడగండ్ల వాన కురిసిన విషయం విధితమే%ొా% ఈ విషయమై మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మెదక్ నియోజక వర్గంలోని నిజాంపేట మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ముఖ్యంగా వరి పంటతో పాటు మొక్కజొన్న పంట పూర్తి స్థాయిలో దెబ్బతిన్న విషయాన్ని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు.

తక్షణమే జిల్లా కలెక్టర్ తో పాటు వ్యవసాయ శాఖ అధికారులతో చర్చించి పంట నష్టపోయిన వివరాలను సేకరించాలని సూచించారు. ఇదిలా ఉండగా హైదరాబాద్ లోని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావ్ తో మెదక్ నియోజక వర్గంపై సమీక్ష నిర్వహించారు.

## ఏసీబీకి చిక్కిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

**మహబూబాబాద్, మార్చి 22 (అక్షరం న్యూస్):**

సబ్ రిజిష్టార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లిమా మహమ్మద్ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. రిజిస్టేషన్ విషయంలో ఒక వ్యక్తి నుంచి రూ.19,200 లంచం తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈమె గతంలో ములుగు సబ్ రిజిస్ట్రార్గా పని చేశారు. తస్లిమా ఛారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. సోషల్ మీడియాలో వీడియోలు షేర్ చేస్తూ గుర్తింపు తెచ్చుకున్నారు.

ములుగు సబ్ రిజిస్ట్రార్ తస్లిమా ప్రభుత్వ అధికారిణి అయినా కూలీ పనులు చేస్తూ, పేదల మధ్య తిరుగుతూ, నిరాడంబరంగా ఉన్నట్లు వీడియోలు చేస్తూ ఆమె ఫేమస్ అయ్యారు. లంచం అనే మాట వినిపిస్తే ఆమె భద్రకాళీ అవుతుందనే అభిప్రాయమూ ప్రజలలో ఉంది. ఉత్తమ అధికారిణిగా 13సార్లు అవార్డు అందుకున్నారు. కానీ.. ఇదంతా రీల్ లైఫ్.తాజాగా ఆమె రియల్ లైఫ్ గురించి తెలిసి అందరూ షాక్ కి గురవుతున్నారు.

## నలుగురు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు..

**హైదరాబాద్, మార్చి 22 (అక్షరం న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలోని నలుగురు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఎన్నికల పిటిషన్లపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఎన్నికల అఫిడవిట్‌లో అవకతవకలు, ఓటర్లకు డబ్బులు పంచారన్న ఆరోపణలపై నోటీసులు ఇచ్చింది. నోటీసులు అందుకున్న వారిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోవా లక్ష్మీ, మాగంటి గోపీనాథ్, ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్‌తో పాటు సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావులు ఉన్నారు.

## అధికారుల ధనదాహానికి బలి

**భూ రికార్డులో సవరణ కోసం రూ.4.50లక్షల లంచం**

**ఏడాది గడిచినా పరిష్కారమవని సమస్య**

**మనస్తాపంతో అన్నదాత ఆత్మహత్య**

బచ్చన్నపేట, మార్చి 22: పొలం తన అధీనంలోనే ఉన్నా రికార్డులో పేరు లేకపోవడంతో ఆ రైతు అధికారుల చుట్టూ తిరిగారు. పేరు చేర్చడానికి అడిగితే లంచం కూడా ఇచ్చాడు. అయితే ఏడాది గడిచినా సమస్య పరిష్కారం కాకపోవడంతో మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో ఈ ఘటన జరిగింది. బాధిత రైతు భార్య పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం.. కొమ్మట రఘుపతికి బచ్చన్నపేట మండలం కొన్నె రెవెన్యూ శివారులో ఎకరం 20 గుంటల పొలం ఉంది. రికార్డుల్లో ఆయన పేరు లేకపోవడంతో పలుమార్లు రెవెన్యూ అధికారులను ఆశ్రయించాడు. ఫలితం లేకపోవడంతో రెవెన్యూ కార్యాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్న రవీందర్ సహకారంతో నిరుడు ఫిబ్రవరిలో సీనియర్ అసిస్టెంట్ కొలిపాక సుమన్‌కు రూ.4.5లక్షలు లంచం ఇచ్చాడు. అప్పటి నుంచి కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో సుమన్‌ను గట్టిగా నిలదీస్తే రికార్డుల్లో నమోదు చేయడం కుదరడం లేదని బదులిచ్చాడు. తానిచ్చిన డబ్బయినా తిరిగివ్వాలని అడిగితే పట్టించుకోలేదు. దీంతో మనస్తాపం చెందిన రఘుపతి(45) శుక్రవారం పొలంలో చెట్టుకు ఉరేసుకున్నాడు. తన భర్త చావుకు కారణమైన సుమన్, రవీందర్‌పై చర్యలు తీసుకోవాలని శ్యామల డిమాండ్ చేశారు. రఘుపతి కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్థులు, సీపీఎం నాయకులు తహసీల్దార్ కార్యాలయం వద్ద మృతదేహాన్ని ఉంచి ఆందోళన చేపట్టారు. రఘుపతికి భార్య, ముగ్గురు కుమార్తెలున్నారు.

## ఇండియన్ హైస్పీడ్ రైలు వచ్చేసింది..

స్టేషన్ నుంచి బయలుదేరి వెంటనే జెట్ స్పీడ్ అందుకుంటుంది. న్యూఢిల్లీ నుంచి సాయంత్రం 4.55 గంటలకు బయలుదేరిన తర్వాత రాజస్తాన్ లోని కోటా వద్దే ఆగుతుంది.

ఆటోమేటిక్ డోర్లుంటాయి. ఏసీతోపాటు వైఫై, ఎల్ సీడీ స్క్రీన్లతోపాటు ఎగ్జిక్యూటివ్, చైర్ క్లాస్ లో స్నాక్స్ టేబుల్స్, మ్యాగజైన్లు, టీ, కాఫీ వెండింగ్ మెషీన్లు వంటి సౌకర్యాలుంటాయి. సీసీ కెమెరాలు, హ్యాండ్ డ్రయ్యర్లు, నీటి స్థాయి సూచికలు, టచ్‌లెస్ వాటర్ ట్యాప్‌లు.. ఇలా ఎన్నో అధునాతన ఫీచర్లు ఈ రైలు సొంతం. భవిష్యత్తులో అన్ని రైళ్లల్లో కూడా ఈ తరహా అధునాతన సౌకర్యాలను కల్పిస్తామని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం వందేభారత్ లాంటి ఏసీ రైలు, అమృత్ భారత్ లాంటి నాన్ ఏసీ రైళ్లల్లోకూడా అత్యాధునిక సౌకర్యాలున్నాయని, భవిష్యత్తులో మరింత మెరుగుపరుస్తామంటున్నారు.

## కెమికల్స్‌తో అల్లం పేస్ట్

సిటీబ్యూరో: కెమికల్స్‌తో నకిలీ అల్లం వెల్లుల్లి పేస్టును తయారు చేస్తున్న వ్యాపారిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. డీసీపీ రష్మీపెరుమాళ్ కథనం ప్రకారం.. లాలాపేటకు చెందిన నీల వెంకటేశ్వర్లు టైటానియం డైయాక్సైడ్, గ్జాథమ్‌గమ్‌లను కలిపి.. అల్లం, వెల్లుల్లి పేస్ట్‌ను తయారు చేసి, చిరు వ్యాపారులకు సరఫరా చేస్తున్నాడు.

విశ్వసనీయ సమాచారం మేరకు లాలాగూడ పోలీసు, జీహెచ్ఎంసీ అధికారులు కలిసి తయారీ కేంద్రంపై దాడి చేశారు. 1300 కిలోల నకిలీ అల్లం, వెల్లులి పేస్ట్, 20 కిలోల కెమికల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ రసాయనాలు రంగుల కోటింగ్, పేపర్, ప్లాస్టిక్, రబ్బర్, పెయింట్స్‌లో ఉపయోగిస్తారు.



# సమన్వయంతో పనిచేయండి

### అక్రమ డబ్బు, మద్యం సరఫరా అరికట్టండి

### సీపీ అవినాశ్ మహంతి

**హైదరాబాద్, మార్చి 22 (అక్షరం న్యూస్):**

లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాశ్ మహంతి అధికారులకు సూచించారు. శుక్రవారం కమిషనరేట్‌లో రెవెన్యూ, అబ్కారీ, జీఎస్టీ, ఇన్‌కమ్ ట్యాక్స్, పోలీస్ తదితర శాఖల అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో సీపీ మాట్లాడారు. ఓటర్లను ప్రభావితం చేసే క్రమంలో అక్రమ డబ్బు పంపిణీ, రవాణా జరిగే అవకాశాలు ఉన్నాయని, దీనిని అరికట్టేందుకు పోలీసులతో పాటు ఐటీ, జీఎస్టీ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను వివరించారు. ఈ సారి ఉద్యోగులకు సంబంధించిన ఎపిక్ వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చడమే కాకుండా వారికి ఓటు హక్కును వినియోగించుకునేందుకు 10రోజుల సమయాన్ని ఇవ్వనున్నట్లు వెల్లడించారు. సైబరాబాద్ జాయింట్ కమిషనర్(ట్రాఫిక్) జోయల్ డెవీస్, మాదాపూర్ డీసీపీ డా.వినీత్ తదితరులు పాల్గొన్నారు.

బలవంతంగా హెూలీ రంగులు చల్లితే చర్యలు

ఇష్టంలేని వారిపై బలవంతంగా హెూలీ రంగులు చల్లితే కఠిన చర్యలు తప్పవని సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి హెచ్చరించారు. కాగా, హెూలీ పండుగ నేపథ్యంలో ట్రై కమిషనరేట్ల పరిధిలో ఈనెల 25 ఉదయం 6గంటల నుంచి 26 ఉదయం 6గంటల వరకు మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు, కల్లు కంపౌండ్‌లను మూసివేస్తున్నట్లు ట్రై పోలీసు కమిషనర్లు వెల్లడించారు. 25న కబేళాలు, మాంసం దుకాణాలు, బీఫ్ దుకాణాలను మూసివేస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు.



# గర్భిణీ మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-ప్రెగ్నెన్సీ సమయంలో మహిళలు యాక్టివ్ గా ఉండాలి
-డాక్టర్లు, ఆశా కార్యకర్తలు సూచించే వ్యాయామాలు చేయాలి
-మన ఆహారపు అలవాట్లపై మన బిడ్డ ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని గమనించాలి
-పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సామూహిక శ్రీమంతం, అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి-22 అక్షరం న్యూస్**

మహిళలు ప్రెగ్నెన్సీ సమయంలో తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మంచి పౌష్టికాహారం తీసుకుంటూ చురుగ్గా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరెట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక శ్రీమంతం, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మనం ఆరోగ్యంగా ఉంటూ మంచి ఆహారం తీసుకుంటే మన బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారనే అంశాన్ని మహిళలు గుర్తించుకోవాలని కలెక్టర్ అన్నారు. మహిళలు ప్రెగ్నెన్సీ సమయంలోఆనందంగా ఉండాలని, పౌష్టికాహారం తీసుకోవాలని , పాలు, పండ్లు, పప్పు ధాన్యాలు, గుడ్డు వంటి పోషక విలువలు గల ఆహారం సమృద్ధిగా తీసుకోవాలని అన్నారు. ప్రెగ్నెన్సీ సమయంలో మహిళలు చురుగ్గా ఉండాలని ప్రతి రోజు కొంత దూరం నడిచే అలవాటు చేసుకోవాలని, మనసు ప్రశాంతంగా ఉంచుకోవాలని, డాక్టర్లు, ఆశా కార్యకర్తలు సూచించే వ్యాయామాలు తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ కోరారు. మనం ఆరోగ్యవంతంగా ఉంటూ డాక్టర్లు సూచించే వ్యాయామాలు చేస్తే మనకు ప్రసవం సాధారణంగా సులభంగా పూర్తవుతుందని, మన ఇంట్లో పెద్దమ్మలకు, అమ్మలకు సాధారణ ప్రసవం జరిగిందని, సాధారణ ప్రసవాల వల్ల అనేక లాభాలు ఉంటాయని, సాధారణ ప్రసవాలతో మహిళలు త్వరగా కోలుకుంటారని , బిడ్డల ఆరోగ్యానికి సాధారణ ప్రసవాలు మేలు చేస్తాయని, సిజేరియన్ ఆపరేషన్ల జోలికి వెళ్ళవద్దని కలెక్టర్ తెలిపారు.దేశానికి భవిష్యత్తైన పిల్లలను గర్భిణి మహిళలు మోస్తున్నారని, మీ ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళలకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎక్కువ మందికి ఆడపిల్లలు పుట్టాలని తను ఆకాంక్షిస్తున్నానని, మన ఇంట్లో పిల్లలను మగ, ఆడ భేదం లేకుండా సమానంగా చూస్తూ పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ చేతుల మీదుగా కార్యక్రమానికి విచ్చేసిన గర్భిణీ మహిళలకు శ్రీమంతం, పసిపిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసనం నిర్వహించారు.అనంతరం పోషణ్ పక్వాడ పక్షం సందర్భంగా అంగన్వాడీ సిబ్బందిచే చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాల స్టాల్ ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ పి.కృపా బాయి, సి.డి.పి.ఓ. కవిత, అంగన్వాడీ సూపర్వైజర్ లు, టీచర్ లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సాటి మనిషిని ప్రేమిస్తూ పేదవాడికి చేయూతనిస్తూ జీవనం సాగించాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-దావత్-ఎ-ఇఫ్తార్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి- 22 అక్షరం న్యూస్**

మన జీవితాలను మానవతా విలువలతో గడపాలనేదే సర్వ మతాలు బోధించే అంశమని, మార్గాలు వేరైనప్పటికి మనందరి లక్ష్యం ఒకటేనని, సాటి మనిషిని ప్రేమిస్తూ పేదవాడికి చేయూతనిస్తూ జీవనం సాగించాలనీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం సాయంత్రం తెలంగాణ స్టేట్ మైనారిటీస్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన దావత్-ఎ-ఇఫ్తార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి పవిత్రమైన రంజాన్ మాసం 3 అంశాలను బోధిస్తుందని , మనలో ఉన్న కోపాన్ని తగ్గించుకొని సహనాన్ని పెంచుకోవాలని, తప్పులను సాహసంగా ఎదిరించడం, బయట తప్పులనే కాకుండా మన లోపల మనం చేసే తప్పులను సైతం గుర్తించి వాటిని ఎదిరించి మన లోపాలను సరి చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. మూడవ అతి ముఖ్యమైన అంశం సమాజంలో పేదరికంలో ఉన్న వారికి తప్పనిసరిగా మన వంతు సహాయం అందజేయాలని కలెక్టర్ తెలిపారు. పేదల యొక్క ఆకలి, దాహం విలువ మనకు తెలియాలని పవిత్ర రంజాన్ మాసంలో భగవంతుడు ఉపవాసం చేయాలని ఆదేశించారని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రపంచంలో ఉన్న అన్ని మతాలు మనల్ని విలువలతో కూడిన జీవనం గడపాలనే బోధిస్తాయని , మన చుట్టూ ఉన్న అందరిని ప్రేమించాలని, అందరితో కలిసి ఐకమత్యంతో ముందుకు సాగాలని, ఒకరి నమ్మకాలను మరొకరు గౌరవించాలని కలెక్టర్ అన్నారు. రంజాన్ మాసంలో పేదలకు తన సంపాదనలో 2.5 శాతం జకాత్ కింద సహాయం చేయాలని భగవంతుడు నిర్దేశించారని, మనం అందించే సహాయం పండుగ కంటే ముందు అందిస్తే పేదవారు సైతం పండగ చేసుకుంటారని, మనం తినే ఆహారం, మనం వేసుకునే బట్టలు స్థాయిలోనే మనం అందించే సహాయం కూడా ఉండాలని కలెక్టర్ తెలిపారు. పవిత్ర రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ మైనారిటీస్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ , ఇతర యూనియన్ల నాయకులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేస్తూ భగవంతుడు నేర్పిన సిద్ధాంతాలను పాటిస్తూ శాంతి యుతంగా ఇతరులకు మన వీలైన సహాయ, సహకారాలు చేస్తూ మన జీవనం కొనసాగించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమ్మద్ మేరాజ్ మహమూద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పి.ఎం. షేక్, టి.జి.ఓ., టి.ఎన్.జి.ఓ., టి.ఆర్.ఈ.ఎస్.ఏ., ఎం. ఈ. డబ్ల్యూ.ఏ. యూనియన్ ప్రతినిధులు, మైనారిటీస్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ మొహిఉద్దిన్, జనరల్ సెక్రెటరీ అబ్దుల్ ఖాదర్, వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. వజహత్ అలీ, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెసులో గుంట నక్కలు ఎవరు..?

- సీఎం సభకు రెండు వందలు ఇస్తానని తీసుకెళ్లి ఆదివాసీలను మోసం చేసిన కాంగ్రెస్ యువ నాయకుడు..
-వలస ఆదివాసీలపై చేతివాటం ప్రదర్శించిన కాంగ్రెస్ ఘనుడు ఎవరు ...?



**భద్రాద్రి కొత్తగూడెం, పినపాక, మార్చి22(అక్షరంన్యూస్)**

: ఈనెల 11న మణుగూరులో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రుల ప్రజా దీవెన సభ విజయవంతమైన విషయం తెలిసిందే. ప్రజలు సునామీల కదలడంతో మణుగూరు ప్రాంతం మొత్తం జనసంద్రమైంది. అది అలా ఉండగా పినపాక మండలం లోని వలస ఆదివాసి గ్రామమైన చింతలపాడు గ్రామానికి చెందిన ఆదివాసీలను గోపాలరావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత మీరు తప్పకుండా సీఎం సభకు రావాలి. వొచ్చినవారికి 200 రూపాయలు కూలి ఇస్తామని నమ్మబలికి వారిని ప్రజా దీవన సభకు తీసుకువెళ్లారు. తీరా వెళ్లి వచ్చాక ఆ నాయకుడు డబ్బులు ఇవ్వకుండా మొహంచాటు వేయడంతో వలస ఆదివాసీలు మోసపోయామని అనుకున్నారు.ఈ విషయం చిలికి గాలి వాన అయ్యింది.

ఓటర్ల డబ్బులు ఇవ్వకుండా జేబులు నింపుకున్న నాయకులని చూసాం. అధికారాన్ని అడ్డుపెట్టుకొని పైరవీలు చేసి సంపాదించే వారిని చూసాం. వాటికి భిన్నంగా గోపాలరావుపేటలో వలస ఆదివాసీలకు పైసలు ఇస్తామని మీటింగ్ కు తీసుకెళ్లి ఇవ్వకుండా దాసుకున్న వారిని ఇప్పుడు చూస్తున్నాం ఆదివాసులను రాజకీయ లబ్ది కొరకు జన సమీకరణ చేసి వారి డబ్బును వాడుకున్న నీకు సిగ్గుగా లేదు అంటూ విషయం తెలిసిన ప్రతి ఒక్కరూ గుసగుసలాడుకున్నారు. దీనివల్ల పార్టీకి చెడ్డ పేరు వస్తుందని ఈ విషయం తెలిసిన కొందరు యువ నాయకులు వారి డబ్బులు ఏమయ్యాయి అని సదరు వ్యక్తిని ప్రశ్నించగా మండల నాయకులు నాకు ఇవ్వలేదని సమాధానం చెప్పి చేతులు ఎత్తేసిన తుగ్లక్. పాపం వలస ఆదివాసీలు ఏం చేయాలో పాలు పోక అక్షరం ప్రతినిదిని సంప్రదించి విషయాన్ని మీడియా ద్వారా అందరికీ తెలియజేయమని కోరారు. ఇకనుండి ఇలాంటి వారు మా వద్దకు రావద్దని మోసపూరిత మాటలు చెప్పి మా అమాయకత్వాన్ని అలుసుగా తీసుకోవద్దని హెచ్చరించారు. మరి ఈ తప్పిదం గల్లీ నాయకులదా లేదా మండల ఇంచార్జ్ లద అని పరిశీలించి ఆదివాసులకు న్యాయం చేసి గుంటనక్కలను పట్టుకుంటారో లేదో చూడాలి.

# గుండెపోటుతో యువకుడు మృతి.



**కరీంనగర్/సైదాపూర్,మార్చి22(అక్షరం న్యూస్):**

మండలంలోని వెన్నంపల్లి గ్రామానికి చెందిన మారుపాక మహేష్(30)అనే యువకుడు గుండెపోటు తో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.గుండె నొప్పి రావడంతో హన్మకొండ కు తీసుకెళ్తున్న క్రమంలో శుక్రవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.మృతుడు కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడని,కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయామని భార్య ,కుటుంబ సభ్యులు రోదించారు.మృతునికి భార్య ఇద్దరు చిన్న కవల పిల్లలు ఉన్నారని తెలిపారు.

# హెల్మెట్ లేకుండా, మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపవద్దు

- ట్రాఫిక్ ఎస్.ఐ రమేష్



**రాజన్న సిరిసిల్ల/ మార్చి -22 (అక్షరం న్యూస్):**

సిరిసిల్ల పట్టణంలో ట్రాఫిక్ ఎస్.ఐ రమేష్ వాహనదారులకు , హెల్మెట్ డ్రైవింగ్, రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్ ,మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనార్ధల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్.ఐ రమేష్ మాట్లాడుతూ... ప్రజలు రోడ్ భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని, వాహనం నడిపే సమయంలో హెల్మెట్, సిట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని, ప్రాణం ఎంతో విలువైనది అని మన మీద మన కుటుంబ సభ్యులు ఆధారపడి ఉంటారని మద్యం సేవించి, నిర్లక్ష్యంగా ,ర్యాష్ డ్రైవింగ్,రాంగ్ రూట్ లో ,అవగాహన రహిత్యంలో వాహనాలు నడప వద్దన్నారు.ప్రతితు ప్రాణాల మీద తెచుకోవద్దని అన్నారు.ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని,మైనర్ డ్రైవింగ్ చేయడం నేరం అని మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వరాదు అని తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని కోరారు.

# విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం

జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ అశోక్



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) మార్చి 22:**

విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని, విద్యార్థులు ఇష్టంతో చదివి అత్యత్తమ స్థాయికి ఎదగాలని సైకాలజిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు. జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. మండలంలోని ఖిలాషాపూర్ కస్తూరిభా బాలికల విద్యాలయంలో విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన ప్రేరణ కార్యక్రమానికి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సునీత అధ్యక్షత వహించగా అశోక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఉచిత ప్రేరణ సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు తాత్కాలిక సమస్యల కోసం శాశ్వతమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి సహజ, కృష్ణమూర్తి, బాలరాజు, పరమేశ్వర్, కేజీబీవీ ఉపాధ్యాయులు ప్రభ, స్వప్న, రాజ్యలక్ష్మి, దేవి, శ్రీలత,వినోద తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన నీటిని వాడి కాలుష్యాన్ని నివారించాలి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) మార్చి 22:**

ప్రతి ఒక్కరు స్వచ్ఛమైన నీటిని వాడి నీటి కాలుష్యాన్ని నివారించడానికి కృషి చేయాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కమలహాసన్ అన్నారు. ప్రపంచ నీటి సంరక్షణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన నీటి వినియోగంతో చేకురే ప్రయోజనాలపై ప్రజలకు వైద్య సిబ్బంది సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో ఈ నెల 27 వరకు స్వచ్ఛమైన నీటి వినియోగంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది బిక్కునాయక్, ఝాన్సీరాణి, సులోచన, విష్ణువర్ధన్ రెడ్డి, పాండరి పాల్గొన్నారు



# రామగుండం ఎల్ఐసి నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన చైర్మన్ అండ్ డైరెక్టర్



**జ్యోతి నగర్ మార్చ్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**


భారతీయ జీవిత బీమా సంస్థ, రామగుండం నూతన భవన నిర్మాణ భూమి పూజ టీచర్స్ కాలనీలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జీవిత బీమా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ యమ్. జగన్నాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జోనల్ మేనేజర్ హైదరాబాద్ ఎల్. కె.శ్యామ్ సుందర్ చీఫ్ ఇంజనీర్, శ్రీనివాస్ రావు , కరీంనగర్ సీనియర్ డివిజన్ మేనేజర్ ఎస్ వి ప్రసాదరావు అతిథులుగా హాజరయ్యారు, ఈ కార్యక్రమాన్ని భారతీయ జీవిత బీమా ఉన్నతఅధికారులు, బ్రాంచి మేనేజర్ నందిగం శ్రీనివాసరావు నిర్వహించగా అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ నాగేంద్ర కుమార్ , లియాఫీ ఏజెంట్ల సంగం నాయకులు, రామగుండం బ్రాంచి ఏజెంట్ మిత్రులు, ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, ఆఫీస్ సిబ్బంది, వికాస అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్ఐసి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జగన్నాథ్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల కల రామగుండం బ్రాంచి సొంత ఆఫీస్ భవనం, అని తొందరలోనే నూతన భవనం పూర్తి చేయించుటకు సహకరిస్తానని, అలాగే వ్యాపారంలో కూడ జీవిత బీమా ప్రథమ స్థానంలో ఉన్నట్లు సంతోశాన్ని వ్యక్తం చేసారు... జీవిత బీమా ఎండి జెడ్ ఎమ్, లకు రామగుండం బ్రాంచి ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో, పూలమాలలతో, పుష్పగుచ్చలతో, మేళా తాళతో వారిని ఘనంగా సన్మానిచ్చారు, అలాగే ఏజెంట్ల తో సంస్థయుని జగన్నాథ్ సుమారు 300మంది ఏజెంట్లతో మీటింగ్ ఏర్పాటు చేసారు.





## నిర్మల్ జిల్లాలో విషాదం..

### కుక్కల దాడిలో నాలుగేండ్ల బాలిక మృతి



**నిర్మల్, మార్చి 22 (అక్షరం న్యూస్)**

నిర్మల్ జిల్లాలోని తాటిగూడ గ్రామంలో విషాదం నెలకొంది. వీధి కుక్కల దాడిలో గాయపడిన ఓ నాలుగేండ్ల చిన్నారి చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. వివరాల్లోకి వెళ్తే.. తాటిగూడ గ్రామానికి చెందిన అమర్ సింగ్, సరిత దంపతులకు కూతురు భూక్యా శాన్వి(4) ఉంది. అయితే మార్చి 2వ తేదీన ఇంటి ముందు ఆడుకుంటున్న శాన్విపై వీధి కుక్కలు దాడి చేశాయి. దీంతో ఆ పాపకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ప్రాణాలు కోల్పోయింది శాన్వి. దీంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, కుక్కలను తరిమేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు అమర్ సింగ్ మొర పెట్టుకున్నాడు. పెంబి మండల పరిధిలోని పలు గ్రామాల్లో కుక్కల దాడులు విపరీతంగా పెరిగిపోయాయని స్థానికులు పేర్కొన్నారు. దీంతో పిల్లలు, వృద్ధుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు.

## త్వరలో సీఎం రేవంత్ రెడ్డిని కూడా అరెస్ట్ చేయొచ్చు!



**హైదరాబాద్, మార్చి 22 (అక్షరం న్యూస్)**

ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్టను ఖండిస్తున్నామని, ప్రధాని మోదీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ..బీజేపీ ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా వచ్చిన అక్రమ సంపాదనపై సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవాలన్నారు.

ఎలక్టోరల్ బాండ్స్ ఇచ్చిన, తీసుకున్న వారిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కేజ్రీవాల్‌ను అనేక బెదిరింపులు, వేధింపులకు గురి చేసిందని ఆరోపించారు. అయినా కూడా ఆయన లొంగకపోవడంతో అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయాలని బీజేపీ చూస్తున్నదని విమర్శించారు. ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని అన్ని ప్రయత్నాలు చేస్తున్నది. సీఏఏ తీసుకొచ్చింది అందుకోసమేనని తెలిపారు. బీజేపీ కుట్రలను ఎదుర్కోవడంలో కాంగ్రెస్ విఫలమవుతుందన్నారు. ఏదో ఒక కేసులో రేవంత్ రెడ్డిని జైల్లో వేసినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ముందుకెళ్లాలని కాంగ్రెస్‌కు సూచించారు.

### ప్రేరణనే ప్రాణపదంగా పయనిద్దాం.. జిల్లా జడ్జి

**నిజామాబాద్, మార్చి 22 (అక్షరం న్యూస్)**




సమాజంలో అందరి జీవన హక్కులు గౌరవిస్తు గౌరవప్రదమైన జీవనగమనాన్ని కొనసాగించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ లు వ్యాఖ్యానించారు. పొక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, సైబర్ క్రైమ్, తదితర చట్టాలపై రూపొందించిన లఘుచిత్రం అద్భుతమైన కళాఖండమని వారు విశ్లేషించారు. నేరాలు, శిక్షలు, సంస్కరణలు, నేర బాధితులకు పరిహారం, న్యాయ సహాయం, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సామాజిక సేవ తదితర అంశాలపై చిత్రంలో చిత్రీకరించిన తీరును వారు అభినందించారు. నిజామాబాద్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ రూపొందించిన లఘుచిత్రాన్ని వారు ఉషా మల్టీప్లెక్స్ లో వీక్షించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బాలలపై ఏ రకమైన హింసనైనా, అఘాయిత్యానైనా అరికట్టడానికి పౌరసమాజ సహకారం చాలా అవసరమని జిల్లా జడ్జి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల అన్నారు. బాలల సంరక్షణ, పోషణ, రక్షణకు చట్టం పూర్తి రక్షణగా నిలబడుతుందని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ%ఔ% బాల్యవివాహాలు, బాలలతో కూలీ పని చేయించడం, మానవ అక్రమ రవాణాను నిరోధించడానికి జిల్లా యంత్రాంగం అవిరాల కృషి చేస్తున్నదని పేర్కొన్నారు.

## ఎయిర్ ఇండియాకు రూ. 80 లక్షల భారీ జరిమానా..

న్యూఢిల్లీ: డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఎయిర్ ఇండియాకు రూ. 80 లక్షల భారీ జరిమానా విధించింది. ఫ్లైట్ డ్యూటీ టైమ్ నిబంధనలు, పైలట్లు, సిబ్బందికి సంబంధించిన భద్రతా మార్గదర్శకాలు ఉల్లంఘించినందుకు ఈ మేరకు పెనాల్టీ విధించింది. ఫ్లైట్ డ్యూటీ టైమ్ రెగ్యులేషన్స్ (ఎఫ్‌డీటీఎల్), ఫాటిగూ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఎఫ్ఎంఎస్) నిబంధనలను ఎయిర్ ఇండియా ఉల్లంఘించినట్లు జనవరి నాటి ఆడిట్‌లో తేలింది. కాగా, విమాన పైలట్లు, సిబ్బందికి తగినంత వీక్లీ రెస్ట్ లేకపోవడం, సుదూర ప్రయాణాలకు ముందు వారికి తగిన విశ్రాంతి ఇవ్వకపోవడం వంటి అనేక ఉల్లంఘనలను ఆ ఆడిట్‌లో డీజీసీఏ గుర్తించింది. అలాగే పైలట్ల విధి వ్యవధిని మించిన సందర్భాలను రికార్డుల్లో తప్పుగా పేర్కొనడాన్ని గమనించింది.

## మా పద్మావతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం

**మందమర్రి మార్చి 22,(అక్షరం న్యూస్)**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ పాత బస్టాండ్ ఏరియాలో గల పలు సమస్యలపై మందమరి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కు మా పద్మావతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మా పద్మావతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు అడ్వకేట్ వడ్లకొండ రంజిత్ గౌడ్ మాట్లాడుతూ.. మందమరి పాత బస్టాండ్ ఏరియాలో ఎన్ హెచ్ 363 రోడ్డు పనుల వలన గత మూడు సంవత్సరాలుగా స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఎన్ హెచ్ 363 ఫ్లై ఓవర్ పనులు ముగుస్తున్న సందర్భంగా పాత బస్టాండ్ ప్రాంతంలో ఉన్న సమస్యలపై కమిషనర్ తో చర్చించామని తెలిపారు. పాతబస్టాండ్ ప్రాంతంలో పార్కింగ్ స్థలం లేక ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కొత్తగా నిర్మించిన ఫ్లైఓవర్ కింద ఖాళీ స్థలంలో ద్విచక్ర వాహనాలకు కార్లకు పార్కింగ్ చేసుకోవడానికి పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే రోడ్లపై వాహనాలు అతివేగంగా వెళుతున్న సందర్భంగా ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిని నివారించేందుకు రోడ్లపై పలుచోట్ల స్పీడ్ బ్రేకర్లు వేయాలని సూచించారు. పాత బస్టాండ్ ఏరియాలో ఇటు మంచిర్యల వైపు అటు బెల్లంపల్లి వైపు బస్ షెల్టర్లను నిర్మించాలని సూచించారు. మందమరి పాత బస్టాండ్ ఏరియాలో నిత్యం రద్దీ ఉండే ప్రాంతంలో పబ్లిక్ టాయిలెట్స్ లేక ప్రయాణికులు ప్రజలు విద్యార్థులు వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పబ్లిక్ టాయిలెట్ నిర్మించి వెంటనే అందుబాటులోకి సూచించారు. అలాగే ఫ్లై ఓవర్ నిర్మాణ



పనుల వలన దుమ్ము ధూళితో పాత బస్టాండ్ ప్రాంత వ్యాపారస్తులు నిత్యం ప్రయాణించే ప్రజలు తీవ్ర అనారోగ్య పాలయ్యారని వీరి ఆరోగ్య దృష్ట్యా హెల్త్ కాంప్ నిర్వహించి హెల్త్ చెకప్ చేసి అవసరమైన మందులు ఇచ్చి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడగలరని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో మా పద్మావతి ఫౌండేషన్ సభ్యులు మార్కెట్ వ్యాపార కమిటీ ఉపాధ్యక్షులు ఇంఛార్జ్ బత్తుల సతీష్ బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోగుల రాజయ్య, ముస్కే పైడి, బీసీ సంక్షేమ సంఘం సభులు వేముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## లక్ష దాటిన లావాదేవీలపై నిఘా

**అన్ని రాష్ట్రాలకు ఎన్నికల సంఘం అదేశం**

**అభ్యర్థులు, వారి తరుపు బంధువులపై ఆంక్షలు**

**10 లక్షలు దాటితే బ్యాంకుల సమాచారం ఇవ్వాల్సిందే**

**హైదరాబాద్, మార్చి 22 (అక్షరం న్యూస్)**

ఎన్నికల్లో డబ్బు ప్రభావానికి అడ్డుకట్ట వేయాలని కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. బ్యాంకుల నుంచి రూ.లక్ష దాటిన లావాదేవీలపై నిఘా ఉంచాలని రాష్ట్రాలకు ఈసీ లేఖ రాసింది. బ్యాంకు ఖాతాల నుంచి విత్‌డ్రా, డిపాజిట్ల వివరాలపై ఆరా తీయాలని సూచించారు. దేశవ్యాప్తంగా లోక్ సభతో పాటు కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ మేరకు లేఖ రాశారు. జిల్లా ఎన్నికల అధికారులు అన్ని బ్యాంకుల నుంచి రూ.లక్షకు పైగా లావాదేవీల వివరాలను తీసుకురావాలి. వాటిని విశ్లేషించే బాధ్యత సంబంధిత సిబ్బందికి అప్పగించాలి. ఎన్నికల సందర్భంగా ఒకే బ్యాంకు శాఖ నుంచి వివిధ బ్యాంకులకు నగదు బదిలీ అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి.

కాగా.. ఓటర్లను ప్రభావితం చేసేందుకు వివిధ మార్గాల ద్వారా నగదు లావాదేవీలు చేపట్టే అవకాశం ఉంది. రాజకీయ పార్టీల ఖాతాల నుంచి తీసుకునే లావాదేవీలను పర్యవేక్షించాలి. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి బ్యాంకు ఖాతాల నుంచి అతని భార్య, అభ్యర్థిపై ఆధారపడిన వ్యక్తి లక్షకు పైగా



లావాదేవీలను అఫిడవిట్‌లో నమోదు చేయాలి. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వెబ్‌సైట్‌లో వివరాలను అందుబాటులో ఉంచాలి. ఎన్నికల షెడ్యూల్ విడుదలకు రెండు నెలల ముందు జరిగిన లావాదేవీలను నిశితంగా పరిశీలించేందుకు ఏర్పాట్లు చేయాలి. రూ. 10 లక్షల కంటే ఎక్కువ నగదు ఉపసంహరణ లేదా డిపాజిట్‌ను ఖచ్చితంగా పర్యవేక్షించాలి. సంబంధిత వివరాలను ఆదాయపు పన్ను శాఖ నోడల్ అధికారులకు అందజేయాలని రాష్ట్రాలకు రాసిన లేఖలో ఈసీ పేర్కొంది.

## దొంగలను ఎదురించిన తల్లీకూతుళ్లను సన్మానించిన నార్త్ జోన్ డీసీపీ



**హైదరాబాద్, మార్చి 22 (అక్షరం న్యూస్)**

బేగంపేట పైగా కాలనీలోని ఓ ఇంట్లోకి చొరబడ్డ ఇద్దరు దొంగలను తల్లీకూతుళ్లు ధైర్యంగా ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తల్లీకూతుళ్లను నార్త్ జోన్ డీసీపీ రోహిణి ప్రియదర్శిని శాలువాతో సత్కరించి, సన్మానించారు. దొంగలను ధైర్యంగా ఎదుర్కొన్న తీరును డీసీపీ ప్రశంసించారు.

అసలేం జరిగిందంటే..?

నవరతన్ జైన్ అనే వ్యక్తి తన భార్య అమిత మేహాతో, కుమార్తెతో కలిసి పైగా కాలనీలో నివాసముంటున్నారు. గురువారం మధ్యాహ్నం 2:15 గంటల సమయంలో మాస్కు, హెల్మెట్ ధరించిన ఇద్దరు వ్యక్తులు.. కొరియర్ వచ్చిందంటూ నవరతన్ జైన్ ఇంటికి వచ్చారు. డోర్ తెరవగానే ఆ దుండగులిద్దరూ నాటు తుపాకీ, కత్తితో బెదిరించి నగదు, ఆభరణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ సమయంలో నవరతన్ జైన్ ఇంట్లో లేరు. అప్రమత్తమైన తల్లీకూతుళ్లు దొంగలను ధైర్యంగా ఎదుర్కొన్నారు. హెల్మెట్ ధరించిన వ్యక్తిని ఎదురించారు. అతని వద్ద ఉన్న తుపాకీని లాక్కున్నారు. తీవ్రంగా ప్రతిఘటించడంతో అతను పారిపోయాడు. మాస్కు ధరించిన వ్యక్తిని ఇంట్లో బంధించి, అక్కడున్న వారిని అప్రమత్తం చేశారు. అతను కత్తితో బెదిరించి పారిపోతుండగా, స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. అమిత ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హెల్మెట్ ధరించిన వ్యక్తిని కాజీపేటలో అదుపులోకి తీసుకున్నారు. ఇందులో హెల్మెట్ ధరించిన వ్యక్తి.. గతంలో నవరతన్ ఇంట్లో క్లీనింగ్ బాయ్‌గా పని చేసినట్లు తెలిసింది.

## ఇండియా కూటమిలోనే సీపీఐ..

### తెలంగాణలో ఒక్క ఎంపీ సీటూ ఇవ్వని కాంగ్రెస్: నారాయణ

**హైదరాబాద్, మార్చి 22 (అక్షరం న్యూస్)**

కాంగ్రెస్ నాయకత్వంపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇండియా కూటమిలో సీపీఐ భాగంగానే ఉందని.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేశామని గుర్తుచేశాయి. అయినప్పటికీ లోక్‌సభ ఎన్నికల్లో పొత్తులో భాగంగా తెలంగాణలో తమకు ఒక్క ఎంపీ సీటుకుడా ఇచ్చేందుకు ఆ పార్టీ సిద్ధంగా లేదని విమర్శించారు. పార్టీ ఫిరాయించిన వారికి కాంగ్రెస్ ఎంపీ టికెట్లు ఇస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధిష్ఠానం తీరు ఆశ్చర్యం కలిగిస్తున్నదని చెప్పారు.

కలిసివచ్చే పార్టీలను కలుపుకుపోని కాంగ్రెస్.. కూనంనేని

కాంగ్రెస్ పార్టీ కలిసి వచ్చేవారిని కూడా కలుపుకుపోవడం లేదని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. తాము కాంగ్రెస్ పార్టీని ఎంపీ సీట్లు అడుగుతున్నామని, పోటీ చేయాలనుకుంటున్న




సీట్ల వివరాలు కూడా వారికి ఇచ్చామని చెప్పారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు దాటాయంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని బతకనియ్యరని తెలిపారు. ఇండియా కూటమిలో ఉండటంతోనే ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టు చేశారన్నారు.

## కేయూ పోలీస్ స్టేషన్‌లో సీఐపై పోక్సో కేసు నమోదు

**వరంగల్, మార్చి 22 (అక్షరం న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో గతంలో ఎస్ఐగా పని చేసి ప్రస్తుతం సీఐగా పొరుగు జిల్లాలో పనిచేస్తున్న పోలీస్ అధికారి పై ఫోక్స్ చట్టం కింద కేసు నమోదైనట్లు అధికారక సమాచారం. 2022లో కేయూలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సమయంలో సదురు అధికారి స్టేషన్ పరిధిలో ఒక మహిళతో సన్నిహిత సంబంధాలు నెరిపినట్లు తెలిసింది.

ఈ విషయంలో సదరు మహిళ భర్త పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా ఏఆర్‌కు అటాచ్ చేశారు. అనం తరం సీఐగా పదోన్నతి పొంది ఖమ్మం జిల్లాకు, అటునుంచి భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లిన సదురు అధికారి ఇంకా మహిళతోనే సన్నిహిత సంబంధం కొనసాగిస్తున్నట్టు తెలిసింది.

ఈ క్రమంలో సదరు మహిళ కూతురిపై కన్నేసిన పోలీస్ అధికారి లైంగిక దాడికి యత్నించినట్లు ఇటీవల కేయూ పీఎస్‌లో బాలిక తల్లి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. గురువారం సదరు అధికారిపై లైంగికదాడికి యత్నం, ఫోక్స్ కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ విషయమై కేయూ సీఐని వివరణ కోరగా నిజమే



## వెంకయ్య నాయుడును కలిసిన గవర్నర్ రాధాకృష్ణన్



**హైదరాబాద్, మార్చి 22 (అక్షరం న్యూస్)**

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో తెలంగాణ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడికి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాతో సత్కరించారు. అలాగే రాజ్‌భవన్‌లో గవర్నర్ రాధాకృష్ణన్‌ను ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, గవర్నర్ కార్యదర్శి బుర్రా వెంకటేశం, తదితరులున్నారు.

## హైదరాబాద్ లో భారీగా డ్రగ్స్ స్వాధీనం

**పారిశ్రామికవాడలో డ్రగ్స్ కలకలం**

**ఇంటర్‌పోల్ సమాచారం**

**రంగంలోకి దిగిన అధికారులు**

**పీఎస్ఎన్ మెడికేర్ పరిశ్రమలో సోదాలు**

**తనిఖీల్లో భారీగా పట్టుబడ్డ నిషేధిత డ్రగ్స్**

**9 కోట్ల విలువచేసే మెఫీడ్రిన్ స్వాధీనం**

**పదేండ్లుగా సాగుతున్న వ్యాపారం**



**సిగరెట్లలో పెట్టి అమ్ముతున్నట్టు గుర్తింపు**

పటాన్‌చెరు : హైదరాబాద్ - సంగారెడ్డి పరిధిలోని బొల్లారం పారిశ్రామిక వాడలో డ్రగ్స్ కలకలం చెలరేగింది. పారిశ్రామిక వాడలోని ఓ పరిశ్రమలో శుక్రవారం ఇంటర్‌పోల్ సమాచారంతో అధికారులు దాడులు చేపట్టారు. బొల్లారం పారిశ్రామికవాడలోని పీఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో డ్రగ్ కంట్రోల్ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో దాదాపు 9 కోట్ల రూపాయల విలువచేసే 90 కిలోల మేఫిడ్రిన్ డ్రగ్‌ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అధికారుల పరిశీలనలో పది సంవత్సరాల నుంచి డ్రగ్ తయారు చేసి విదేశాలకు తరలిస్తున్నట్లుగా తేలింది. ఈ వ్యవహారానికి సూత్రధారి అయిన కస్తూరి రెడ్డి నల్లపాడి అనే వ్యక్తిని డ్రగ్ కంట్రోల్ అధికారులు అరెస్టు చేశారు. సిగరెట్ ప్యాకెట్లలో ఈ డ్రగ్‌ను పెట్టి విదేశాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. దీనిలో కొంతవరకు హైదరాబాద్ నగరంలో కూడా సప్లయ్ చేసినట్లు డ్రగ్ కంట్రోల్ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## ఖమ్మం కోసం చంద్రబాబుపై అమిత్ షా ఒత్తిడి?




సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో రాజకీయ పార్టీల వ్యూహ ప్రతివ్యూహాలు కీలక మలుపులు తీసుకుంటున్నాయి. ఏపీలో తెలుగుదేశం-జనసేన-బీజేపీ కలిసి కూటమిగా ఏర్పడ్డాయి. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉంది. 17 లోక్ సభ నియోజకవర్గాలకు కనీసం 10 స్థానాలు గెలుచుకుంటుందంటూ సర్వేలు వెల్లడిస్తున్నాయి. బీజేపీ కూడా తెలంగాణలో పోటీచేసే అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం, వరంగల్ స్థానాలు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయి. భారత రాష్ట్ర సమితి తరఫున నామా నాగేశ్వరరావు ఖమ్మం ఎంపీగా బరిలోకి దిగుతున్నారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉంది. నామాకు గెలుపు అవకాశాలు తక్కువగా ఉన్నాయని, బీఆర్ఎస్ గెలుపు అవకాశాలు బలహీనపడ్డాయంటూ వార్తలు వస్తున్నాయి. పోటీకి నామా కూడా గతంలో చూపించినంత ఆసక్తి చూపించడంలేదు. ఖమ్మం నియోజకవర్గంలో భారతీయ జనతాపార్టీకి క్యాడర్ కూడా లేదు. ఆ జిల్లాల్లో జరిగిన ప్రత్యక్ష ఎన్నికల్లో ఆ పార్టీ ఏనాడూ విజయం సాధించలేదు.

కాంగ్రెస్ ను నిలువరించేందుకు పొత్తు ధర్మంలో భాగంగా తెలుగుదేశం పార్టీని ఖమ్మం బరిలోకి దింపాలని బీజేపీ యోచిస్తోంది. నామా నాగేశ్వరరావును టీడీపీలోకి తీసుకొని బరిలోకి దింపితే గెలుపు అవకాశాలున్నాయని సర్వేలు వెల్లడిచేస్తుండటంతో బీజేపీ టీడీపీపై ఒత్తిడి చేస్తోందంటున్నారు. ఖమ్మంలో తెలుగుదేశం పార్టీ పోటీచేస్తే ఆ ప్రభావం గ్రేటర్ హైదరాబాద్ మొత్తం పడుతుందని, ఓటుబ్యాంకు పెరుగుతుందని బీజేపీ హైకమాండ్ లెక్కలు వస్తోంది. మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు రెండో కుమారుడు జలగం వెంకట్రావు బీజేపీలో చేరారుకానీ ఆయనకు టికెట్ ఖరారు చేయలేదు. టీడీపీ బరిలోకి దిగితే ఖమ్మం రాజకీయాలే కాకుండా తెలంగాణ రాజకీయాలే మారిపోతాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



# నీటి సంరక్షణ మనందరి కర్తవ్యం..

**ప్రధానోపాధ్యాయుడు కే. సోమిరెడ్డి**




హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 22 (అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ధర్మారంలో మార్చి 22 ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా బాలవికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నీటి సంరక్షణ ర్యాలీని పాఠశాల విద్యార్థులతో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలవికాస సంస్థ ప్రతినిధి వై.బాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ నీటి సమస్య పరిష్కారానికి సంఘీభావంగా ర్యాలీ నిర్వహించి నీటి సంరక్షణ పై విద్యార్థులకు అవగాహన కల్పించినారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. సోమిరెడ్డి మాట్లాడుతూ నీటి సంరక్షణ మన అందరి కర్తవ్యం అన్నారు. ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకుని భావితరాలకు నీటిని ఆదా చేయడమే వారికి మన ఇచ్చే కానుకని గుర్తు చేశారు. ప్రతి ఇంటిలో విధిగా ఇంకుడు గుంత ను నిర్మించుకొని వర్షపు నీటిని వాటిలో ఇంకెలా చేసి భూగర్భ జలాలను పెంచి జల సంరక్షణ గావించాలని విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో జల సంరక్షణ పై ప్రతిజ్ఞ చేయించారు.

# పోషకాహారం తీసుకుంటే పండంటి బిడ్డకు జన్మనిస్తారు

- ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి
- ఘనంగా పౌష్టికాహార వక్షోత్సవాలు



మహబూబాబాద్/పాఖాల్ కొత్తగూడ/ మార్చ్ 22/ అక్షరం న్యూస్:-

గర్భిణీలు పోషకాహారం తీసుకుంటే పండంటి బిడ్డకు జన్మనిస్తారాని సూపర్వైజర్ జ్యోతి అన్నారు. శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్లు జ్యోతి, రామలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడి పౌష్టికాహార వక్షోత్సవాలు గర్భిణీలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ....గర్భిణులు ఎక్కువ మోతాదులో అన్నం, పచ్చడి తినడం వల్ల అధిక బరువు పెరుగుతారని, సాధారణ ప్రసవాలు కాకపోవడానికి అధిక బరువు ఒక కారణమని తెలిపారు. పోషకాహారం తీసుకుంటే సాధారణ ప్రసవం జరిగే అవకాశం ఉందని అన్నారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించి గర్భిణీ స్త్రీ 9 నెలల కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమం లో వెలుబెల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దివ్య, ఏ ఎన్ ఎం సుబ్రహ్మణ్యం, అంగన్వాడీ టీచర్ లు ఆశలు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం వంశీకి ఎంపీ టికెట్

**ప్రకటించినందుకు సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు**



ఓదెల/ పెద్దపల్లి మార్చి 22 (అక్షరం న్యూస్)

ఓదెల మండలం కేంద్రంలో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా గడ్డం వంశీ ని నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో స్వీట్ల పంపిణీ చేశారు అనంతరం మాట్లాడుతూ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా వంశీని ప్రకటించిన సోనియా గాంధీ కి రాహుల్ గాంధీ కి సీఎం రేవంత్ రెడ్డి కి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కి అభినందనలు శుభాకాంక్షలు తలిపారు...ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి భగవాన్ రెడ్డి గాజుల శివశంకర్ గడ్డం బాన్ని గట్టు సమ్మయ్య అలుగువెల్లి రవీందర్ ఉప్పుల సదయ్య పలకల కరుణాకర్ రెడ్డి అలిగివేల్లి రవీందర్ రెడ్డి అలిగి వెల్లి తిరుపతిరెడ్డి ఉరుగొండ వెంకటి ఉరుగొండ సదయ్య తీర్థాల రాజారామ్ తదితరులు పాల్గొన్నారు...

## వరి పొలాలు పరిశీలించిన ఏఈఓ శివ కుమార్



కోహెడ/సిద్దిపేట,మార్చి 22(అక్షరం న్యూస్)వరికోలు గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్ వరి పొలాలను పరిశీలించారు.వారు మాట్లాడుతూ వరిలో కాండం తొలుచు పురుగు మరియు మెడవిరుపు తెగులు ఉధృతి గమనించడం జరిగింది అన్నారు. వాటి నివారణకు రైతులు గట్ల వెంబడి కలుపు మొక్కలను తొలగించాలని అలాగే మొగి పురుగు కి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 75%ఎస్.జి 200గ్రా ఎకరానికి లేదా క్లోరంత్రనీలిప్రోల్ 18.5%ఎస్.సి 60మీలీ ఒక ఎకరానికి పిచికారీ చేయాలి అలాగే మెడవిరుపు తెగులు నివారణకు పికాక్సిస్ట్రోబిన్ 6.8% ం ట్రైసైక్లోజోల్ 20.3%ఎస్.సి 400మీ లీ లేద టేబుకోనోజోల్ 50 ం ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్ 25డబ్ల్యుజి 80-1 20గ్రా ఎకరానికి పిచికారి చేసుకోవాలని సూచించారు.

# మత్య్స పారిశ్రామిక సంఘాల అభివృద్ధికి అన్ని విధాల కృషి

**నూతన డైరెక్టర్ చిట్ల శ్రీనివాస్**




ఓదెల/ పెద్దపల్లి మార్చి 22 (అక్షరం న్యూస్) జిల్లా

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం బుధవారం జరిగిన ఎన్నికల్లో ఓదెల మండలంలోని గూడెం గ్రామానికి చెందిన చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ . జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు ఈ సందర్భంగా చిట్ల శ్రీనివాస్ ముదిరాజును ఓదెల మండల ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పొత్కపల్లి ప్రెస్ భవన్లో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ,, నాకు ఈ అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు. కొలిపాక నరసయ్య మరియు పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ కు నా తోటి సహచర్లకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు అదేవిధంగా ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సంఘాల అభివృద్ధి కోసం తప్పకుండా నా వంతు నేను కృషి చేస్తానని వారికి ఎలాంటి సమస్య వచ్చిన వెన్నంటి ఉండి సమస్య పరిష్కరించే దిశకు తీసుకు వెళ్తానని ప్రతి సంఘ సభ్యులకు సహకరిస్తూ చేదోడు వాదోడుగా ఉంటూ ప్రతి విషయాన్ని జిల్లా స్థాయి అధ్యక్షుల వారి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అదేవిధంగా గ్రామాలలో చెరువు శిఖాలు అంతరించిపోవడం వల్ల మత్స్యకారులు విపరీతంగా నష్టపోతున్నారని ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే శిఖం భూమిని కాపాడి మత్స్యకారులకు అండగా ఉంటానని చిట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు శ్రీనివాస్. ఇరవేన రాజు. అంకం శివకుమార్. పిట్టల అంజయ్య. రేగుల తిరుపతి. మంద కొమురయ్య. కనుకుంట్ల సాయిలు. రాయిళ్ల రాజేశం. జక్కుల రాకేష్. రాజయ్య. తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ స్థలంలోనే పాల ఉత్పత్తి సంఘం

- అక్కడి నుండి మరో చోటుకు పాల సంఘం తరలించాలి
- అప్పుడే గ్రామపంచాయతీ భవనానికి రూపం
- ప్రభుత్వ స్థలాలు వాళ్ళు ఆక్రమిస్తూ నాపై బురద జల్లుతున్నారు
- ఎంపీపీ భర్త జక్కుల రమేష్



హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 22 (అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో పాల ఉత్పత్తి దారుల సంఘం ఉన్న స్థల వివాదం మరో స్థాయికి చేరింది. గ్రామ పంచాయతీ స్థలంలో గల పాల సంఘం మరో చోటుకు మారిస్తే ఇక్కడ నిర్మాణంలో ఉన్న నూతన గ్రామ పంచాయతీ సరిపోతుందని ఎంపీపీ జక్కుల అనిత భర్త జక్కుల రమేష్ యాదవ్ అన్నారు. ఈ అంశంలో తనపై ఆరోపణలు రావడంతో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆ స్థలం గ్రామ పంచాయతీకి చెందుతుందని ప్రస్తుతం నూతన గ్రామపంచాయతీ నిర్మాణం కోసం బోరుబావి వేస్తుంటే సంగ ఐలయ్య అనే వ్యక్తి అడ్డుకుంటున్నాడని అన్నారు. గతంలో పాల సంఘం అధ్యక్షుడిగా ఉన్న సంగ ఐలయ్య తాము ఎంపీపీగా అధికారంలోకి రాగానే బంజరు భూమి అక్రమించారని ఆరోపించడం సరికాదన్నారు. తాను ఎలాంటి ఆక్రమణలు చేయలేదని, నా ఇంటి పక్కనే బంజరు భూమి ఉందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామ పంచాయతీ పక్కనే తన ఇల్లు ఉందని ఇక్కడ బంజరుదొడ్డి స్థలం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐలయ్య ప్రభుత్వ స్థలం ఆక్రమించిన భూమిలో బీరన్న గుడి నిర్మాణం చేపట్టాలని తనతోపాటు కొందరు గ్రామపెద్దలు నిర్ణయించారని అన్నారు. అది దృష్టిలో పెట్టుకుని తనపై ఎలాగైనా బురదజల్లాలని చూస్తున్నాడని ఆరోపించారు. గ్రామ అభివృద్ధికి సహకరించాలే తప్ప స్వార్ధ పూరితంగా ఆలోచించి ప్రతిదీ వివాదాస్పదం చేయవద్దని హితవు పలికారు. అనవసరమైన, అర్థరహితమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన రాయల



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 22/ అక్షరం న్యూస్ :/

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు శుక్రవారం హైదరాబాదులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వం కలిశారు. తనను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నియమించినందుకు రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# 2025 నాటికి టిబి రహిత జిల్లాగా పెద్దపల్లి

- టిబి నిర్ధారణకు గ్రామాల్లో నిరంతరం కార్యక్రమాలు.
- జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్.




పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 22: అక్షరం న్యూస్

2025 నాటికి టిబి రహిత జిల్లాగా పెద్దపల్లిని మార్చాలనే లక్ష్యంగా గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తూ టిబి వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందిస్తున్నామని పెద్దపెల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ అన్నారు. ఆయన కార్యాలయంలో టిబి నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై డిఎంహెచ్ఓ ప్రమోద్ కుమార్ శుక్రవారం మీడియా సమావేశంలో వివరించారు. జిల్లాలోని 8.7 లక్షల జనాభాను కవర్ చేస్తూ 5 టీబీ సెంటర్లు పెద్దపల్లి, రామగుండం మంథని, సుల్తానాబాద్, కాల్వ శ్రీరాంపూర్ లలో వైద్య సేవలు అందిస్తున్నట్లు, 24 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 14 డీఎంసిలు, టీబీ వ్యాధి నిర్ధారణ ఉపయోగించే సిబినాట్ యంత్రం గోదావరిఖనిలో, ట్రునాట్ యంత్రాలు పెద్దపల్లి, మంథనిలో ఉన్నాయని తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో టిబి వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశామని తెలిపారు.ఆశా కార్యకర్తల ద్వారా టిబి వ్యాధిగ్రస్తులు రెగ్యులర్ గా మందులు వాడే విధంగా పర్యవేక్షణ చేస్తున్నామని, 2022 సంవత్సరంలో 1619 మంది టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించాల్సి ఉండగా 1291 మందిని, 2023 సంవత్సరంలో ఫిబ్రవరి చివరి నాటికి 1619 మంది టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించాల్సి ఉండగా 1426 మందిని గుర్తించామని అన్నారు. జనవరి నుండి మార్చి 2024 లో 301 గుర్తించాల్సి ఉండగా 276 మందిని గుర్తించినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో వార్డులలో నిరంతరం టీబీ వ్యాధి లక్షణాల పట్ల అవగాహన కల్పిస్తూ సదరు లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వెంటనే పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. టిబి పట్ల ఎలాంటి భయం, ఆందోళన అవసరం లేదని పూర్తిస్థాయిలో చికిత్సతో నయం చేయవచ్చని, లక్షణాలు గలవారు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్, ఎంహెచ్ఎన్ డాక్టర్ వాణిశ్రీ, టీబి కోఆర్డినేటర్ ప్రభాకర్, రాజేష్, తదితరులు ఉన్నారు.

# చెక్ పోస్ట్ ను సందర్శించి వాహనాలను తనిఖీ చేసిన తహసిల్దార్



ఓదెల/ పెద్దపల్లి మార్చి 22 (అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్ పోస్టును శుక్రవారం తహసిల్దార్ యాకన్న సందర్శించారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీ తనిఖీ చేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ బి యాకన్న మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రతిదీ రికార్డు చేయాలని అదే విధంగా ఏమైనా నగదు కానీ వస్తువులు గాని దొరికితే రిజిస్టర్ లో ఎంటర్ చేయాలని సూచించారు చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అనిల్ కుమార్,ఆర్ఐ రాజేందర్,పోలిస్ సిబ్బంది ఉన్నారు.

# బిఎల్ఓ లకు పోస్టల్ బ్యాలెట్ పై అవగాహన సదస్సు



ఓదెల/ పెద్దపల్లి మార్చి 22 (అక్షరం న్యూస్) ఓదెల మండల తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం పలు గ్రామాల బి ఎల్ ఓ లకు పోస్టల్ బ్యాలెట్ పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ బి యాకన్న మాట్లాడుతూ 85 సంవత్సరాలు దాటిన వృద్ధులు,వికలాంగులు పోలింగ్ స్టేషన్కు రాలేని వారి ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునె విధంగా పేర్లను నమోదు చేయాలని బిఎల్వోల కు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అనిల్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేందర్,బిఎల్వోలు పాల్గొన్నారు.

# మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షయుడిగా ధరస్వార్ సాయిలు



మద్నూర్ /మార్చ్ 22(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షయుడిగా ధరస్వార్ సాయిలు ను నియమించడం జరిగింది. శుక్రవారం రోజున టి. పి. సి. సి. వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ జుక్కల్ నియోజక వర్గం మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష్యులను నియమించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్ష్యులను నియమించి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సేవాలను అందించడానికి కార్యాచరణ చేపట్టడం జరిగింది. ధరస్వర్ సాయిలు ను మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షయుడిగా నియమించడం తో మద్నూర్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలు నిర్వహించుకోవడం జరిగింది. నూతన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షయుడిగా నియకమైన ధరస్వర్ సాయిలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జుక్కల్ శాసన సభ్యుడు లక్ష్మి కాంత రావు కు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అడిష్టనం నా మీద నమ్మకం తో మండల అధ్యక్షయుడిగా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. మద్నూర్ మండలంలోని అన్ని గ్రామాలలో అన్ని వర్గాల వారి యొక్క సహకారం తో కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయిలలో బలోపేతం కొరకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. వచ్చే జహిరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కార్ విజయం కోసం యువత, క్రియ శిలా నాయకులు ఒక సైనికులుగా కర్తవ్యం నిర్వహించి భారీ మెజారిటీ తో గెల్పించడం జరుగుతుందని తెలిపారు. మద్నూర్ మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరస్వర్ సాయిలు కు చరవాణి ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

## భద్రకాళి సమేత వీరభద్ర స్వామి హుండీ లెక్కింపు

**వీరన్న హుండీ ఆదాయం రూ.9,54,105**



హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 22 (అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి హుండీ లెక్కింపు శుక్రవారం నిర్వహించారు. స్వామివారి హుండీ ఆదాయం రూ.9,54,105 నగదు, 9 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినట్లు ఆలయ ఈవో పి.కిషన్ రావు తెలిపారు. జనవరి 27 నుండి నేటి వరకు భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకల రూపంలో వచ్చిన ఆదాయంగా తెలిపారు. హుండీ లెక్కింపు దేవదాయ శాఖ వరంగల్ ఇన్స్పెక్టర్ డి . అనిల్ కుమార్ పర్యవేక్షణలో జరిగిందన్నారు. ఈ మొత్తాన్ని కొత్తకొండ యూనియన్ బ్యాంకు లో జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ లెక్కింపులో ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ సిద్ధమల్ల కృష్ణ, సమ్మయ్య, జోడుముంతల రమేష్, కొక్కరకొండ రాజు, బుర్ర రంజిత్, ఆలయ సిబ్బంది, శ్రీ సరస్వతి సేవా సమితి సభ్యులు, గోమాత సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న 13 ద్విచక్ర వాహనాలపై కేసులు నమోదు ..

**ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు**



ఖమ్మం/తల్లాడ మార్చి 22 (అక్షరంన్యూస్)

ంబర్ ప్లేట్ లేకుండా ఉన్న లెటర్స్ ను తొలగించి నగరంలో చక్కర్లు కొడుతున్న 13 ద్విచక్ర వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నగరంలో నిబంధనలు అతిక్రమించి రోడ్లపై నడుపుతున్న వాహనాలపై నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. తనిఖీలో భాగంగా ఈరోజు పలు కూడళ్ళలో నెంబరు లేకుండా తిరుగుతున్న ద్విచక్ర వాహనాలను గుర్తించి, కేసులు నమోదు చేసేందుకు ఖమ్మం వన్ టౌన్ , టూ టౌన్ ,త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లకు తరలించినట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడుపుతున్న వారు చలనాల నుండి తప్పించుకోవడంతో పాటు ట్రాఫిక్ పోలీసులు గుర్తించకుండా ఉండేందుకు

రిజిస్ట్రేషన్ నంబర్ లోని టీఎస్, ఏపీ అక్షరాలతో పాటు చివరి రెండు నంబర్లు కనిపించకుండా స్టిక్కర్స్, ప్లాస్టర్స్,మాస్క్ లు వేస్తున్నారని తెలిపారు. కొన్ని వాహనాలకు ముందు నంబర్ ప్లేట్ కరెక్ట్ గా ఉన్నప్పటికీ వెనుక నంబర్ ప్లేట్ మాత్రం బెండ్ చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి రాంగ్ నెంబర్ ప్లేట్లతో రోడ్లపై ఇష్టమొచ్చినటుగా ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారని పెర్కొన్నారు. నంబర్ లేని బైక్స్ పై చైన్ స్నాచర్లు నేరాలు చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. నంబర్ ప్లేట్ లేని వికృతమైన నంబర్ ప్లేట్‌లను కలిగిన వాహనాలపై 420/511 మరియు %ఎఇ% చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నట్లు ట్రాఫిక్ ఏసీపీ తెలిపారు.

## టేయిల్ పాండు చెక్ పోస్ట్ వద్ద నగదు స్వాధీనం



నల్గొండ /అడవిదేవులపల్లి/ మార్చి 22 /అక్షరం టౌన్ న్యూస్

ఆంధ్రప్రదేశ్-తెలంగాణ బార్డర్ లో గల సత్రశాల చెక్ పోస్ట్ వద్ద లోక్ సభ ఎన్నికల కోడ్ లో భాగంగా శుక్రవారం నాడు సాయంత్రం 6 గంటల సమయంలో వాహనాల తనిఖీ చేయుచుండగా అదే సమయంలో ఏపీ-07- డి ఎ 3596 నెంబర్ గల బైక్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెంటచింతల మండలం మల్లారం గ్రామానికి చెందిన సగినాల నరేశ్, తండ్రి పెద్ద అంజి, వయసు: 21 సం.రాలు, కులము: యాదవ్, వృత్తి. వ్యవసాయం అను అతడు బాల్నేపల్లి గామానికి వెళు ుండగా బైక్ ఆపి తనిఖీలు చేయగా అతని వద్ద 2,69,500/- నగదు లభించినవి. అట్టి నగదుకు సంబందించి ఎలాంటి ఆధారాలు చూపించనందున అతని వద్ద నుండి 2,69,500/- నగదు స్వాధీన పరచుకుని వాటిని మిర్యాలగూడ రిటర్నింగ్ ఆఫీసర్ కి అప్పజెప్పడం జరిగినదని ఎస్ఐ హరిబాబు తెలిపారు

## పండితాపురంలో జాతర కార్యక్రమం

- నేటితో ముగింపు..
- ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ బోడెపుడి విఠల్ రావు



ఖమ్మం/ తల్లాడ మార్చి 22 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా పండితాపురంలో ఈనెల 19 నుండి 22 వరకు జరిగిన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర కళ్యాణం ఉత్సవాలు మరియు జాతర కార్యక్రమం పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిసింది. డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సీనియర్ న్యాయవాది బోడెపూడి విఠల్ రావు నేతృత్వంలో కొమ్మినేపల్లి కొండాయిగూడెం, పండితాపురం భక్త బృందం సహకారంతో ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి. మొదటిరోజు తోరణాలంకరణ దేవుని పెండ్లి కుమారుని చేయుట విశ్వక్సేన పూజ, రెండవ రోజు

అర్ధరాత్రి 12 గంటలకు స్వామివారి కల్యాణం, మూడవరోజు గ్రామంలో భారీ ఎత్తున దేవుని ఊరేగింపు కార్యక్రమం, నాలుగవ రోజు వేదమంత్రాలు మధ్య అగ్నిదేవుని ఆవాహన చేసి, మహా పూర్ణాహుతి కార్యక్రమం చేసి, ఉత్సవాలు ముగిసినట్లుగా ప్రకటించడం జరిగింది. తదనంతరం వసంత పంచమి వేడుకలుగా భక్తజనాలు రంగులు చల్లుకుని పులకించిపోయారు. ఈ నాలుగు రోజులపాటు ఎంతో క్రమశిక్షణతో కళ్యాణోత్సవము మరియు జాతర కార్యక్రమాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరిని మల్లి బాబు యాదవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులతో పాటు మాజీ సర్పంచ్ బానోతు నరసింహ నాయక్, మేకల మల్లికార్జునరావు, మేకపోతుల మహేష్,భూక్యా నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, మేకల లక్ష్మీనారాయణ, తొండల ముత్తయ్య, జలగం శ్రీను, జక్కంపూడి వెంకటేశ్వర్లు, తోటకూర భద్రయ్య, జన్నారపు లింగయ్య, బండి లక్ష్మీ నర్సు, బండి ఎల్లయ్య బద్దల శేఖర్ దేరంగుల తిరుపయ్య, బత్తుల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.


## ఎడ్వేదా కు 59 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక..



ఖమ్మం/ తల్లాడ మార్చి 22 (అక్షరంన్యూస్)

ప్రముఖ బహుళజాతి కంపెనీ ఎడ్వేదాకు స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలకు చెందిన 59 మంది విద్యార్థులు ఎంపిక అయినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. వివిధ దశలలో నిర్వహించిన ఈ నియామక ప్రక్రియలో తమ విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచారని వారు తెలిపారు.ఐ.సి.టి. అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ డ్రైవ్లో మొత్తంగా 276 మంది విద్యార్థులు పాల్గొనగా, 123 మంది విద్యార్థులు గ్రూప్ డిస్కషన్లో లో అర్హత సాధించారని, తదుపరి యౌకిక పరీక్షలో 59 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటికే 297 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని, ఇది తమకు ఎంతో గర్వకారణమని వారు అభిప్రాయపడ్డారు.ప్రముఖ ఈ లెర్నింగ్ కంపెనీ ఎడ్వేదా భారతీయ సాంకేతిక మండలి ఏఐసిటిఇ తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుందని, ఐ.సి.టి. అకాడమీ వారి సహకారంతో తమ కళాశాలలో ఉద్యోగ నియామకాలు నిర్వహించడం తమకు సదవకాశమని కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్కుమార్ తెలిపారు. బిజినెస్ డెవలప్మెంట్ ఇంటర్కు ఎంపికైన విద్యార్థులకు వార్షిక ఆదాయంగా 4.5 లక్షల నుండి 7.5 లక్షల వరకు అందుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కంపెనీ హెచ్.ఆర్. బి. రాజేశ్వరీ, సి.యం.ఒ. రామ్కుమార్, టీమ్ లీడ్ అక్షయా, అన్వర్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా" కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా" యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్, సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ షాప్ ను ప్రారంభించిన దయాకర్ రెడ్డి...



ఖమ్మం/ తల్లాడ మార్చి 22 (అక్షరంన్యూస్)

ఖమ్మం : నగరంలోని రోటరీనగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన హావెల్స్ గెలాక్సీ ఎలక్ట్రికల్ షాప్ ను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అదేవిధంగా టీఎన్జీవోస్ ,

ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట, కోదాడలోని తమ్మర తదితర ప్రాంతాల్లో జరిగిన పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## తపస్సు కాలం పాపపరిహార పాదయాత్ర...



ఖమ్మం/ తల్లాడ మార్చి 22 (అక్షరంన్యూస్)

ఖమ్మం : తపస్సు కాలం పాపపరిహార పాదయాత్ర ను బల్లేపల్లి ఆరోగ్యమాత దేవాలయము నుండి కరుణగిరి పుణ్యక్షేత్రం వరకు కొనసాగింది . సుమారు 1000 మంది దాకా ఈ ర్యాలీలో పాల్గొన్నారు . క్రీస్తు ప్రభువు సిలువలో చనిపోయిన విధానాన్ని గుర్తు చేసుకుంటూ విశ్వాసులందరూ కలిసికట్టుగా ముందుకు సాగారు . ఈ కార్యక్రమంలో బల్లేపల్లి విచారణ మరియు రఘునాథపాలెం విచారణ ఫాదర్స్ అంతోని , సహాయ గురువు విజయకుమార్ , రఘునాథపాలెం విచారణ ఫాదర్ కొమరవెల్లి జోసెఫ్ మరియు సంఘ పెద్దలు దీక్ష బ్రదర్ లు , సిస్టర్స్ , బల్లెపల్లి పెద్దలు సుదర్శన్ రావు , జనార్ధన్ , రఘునాథపాలెం పెద్దలు చిరంజీవి , కె.వి.ఆర్ , టీం లీడర్ పసలపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు .

## పేదలకు వరం 'పోషణ్ అభియాన్'




రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/మార్చ్ 22(అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండల కేంద్రంలోని అంగన్వాడి లొ మహిళల్లో రక్తహీనత, బరువు తక్కువ ఉండడం,పిల్లల్లో చురుకుదనం,ఎదుగుదల లోపం శాతాన్ని తగ్గించడానికి పోషణ్ అభియాన్ కార్యక్రమం ద్వారా అన్ని రకాల సేవలు అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోషి ని అంగన్వాడి టీచర్లకు ఆదేశించారు.శుక్రవారం రోజు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమంలో మాట్లాడుతూ.పోషణ లోపం,రక్తహీనత, తక్కువ బరువుతో పుట్టే శిశువుల సంఖ్యను తగ్గించడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందించాల ని,ప్రతి నెల క్రమం తప్పకుండా తక్కువ బరువు ఉన్న వారి పట్ల శ్రద్ధ కనబరచాలని తెలిపారు.వ్యాధి నిరోధక టీకాలు వంద శాతం ఇవ్వాలని, తల్లులు తమ పిల్లలకు తల్లి పాలు అందించే విధంగా వారికి అవగాహన కల్పించాలని,అంగన్వాడీ టీచర్లు ప్రతీ ఇంటికి వెళ్లి తల్లీ బిడ్డల ఆరోగ్యం పరీక్షించడం,ఆహార అలవాట్లపై అవగాహన కలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతిపై ఆందోళన అవసరం లేదు

**హనుమకొండ రూరల్ డివిజనల్ ఇంజనీర్ సామ్యా నాయక్**



హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 22(అక్షరం న్యూస్):

గృహ జ్యోతి పథకంలో నమోదు కాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హనుమకొండ రూరల్ డివిజనల్ ఇంజనీర్ సామ్యా నాయక్ అన్నారు. భీమదేవరపల్లి మండల సబ్ డివిజన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహజ్యోతి పథకానికి అర్హత ఉండి జీరో బిల్లు రాలేదని వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. త్వరలో గృహజ్యోతి పథకం అందరికీ వర్తించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎలక్షన్ కోడ్ కారణంగా గృహజ్యోతి పథకం వివరాలు నమోదులో జాప్యం జరుగుతుందన్నారు. త్వరలో అర్హుల వివరాలు నమోదు చేస్తామన్నారు. మండలంలోని రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా, ఆటంకం లేకుండా అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ముల్కనూర్ సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ అధికారులకు విద్యుత్ సరఫరా పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి ఏ డి ఈ రాజు, ముల్కనూర్ ఏఈ లక్ష్మణ్ నాయక్, కొత్తకొండ ఏఈ శిరీష్, వేలేరు ఏఈ కుమారస్వామి తోపాటు 60 మంది విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# పన్ను చెల్లింపు పై రాయితిని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- ఈనెల 31 వరకే అవకాశం
- ఆ తర్వాత వడ్డీకి మళ్ళీ వడ్డీ చెల్లించాల్సి వస్తోంది
- మున్సిపల్ పరిధిలో 6.52 కోట్లు పన్నుల బకాయిలు
- ఇప్పటివరకు 3.55 కోట్లు వసూలు
- 2.96 కోట్లు పన్నుల బకాయి పెండింగ్
- పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



పెద్దపల్లి ప్రజలది మార్చి 22 అక్షరం న్యూస్

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో ఇంటి పన్నుల బకాయి చెల్లింపులపై ప్రభుత్వం కల్పించిన 90 శాతం రాయితీని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కోరారు. మార్చి 31 లోగా పన్ను బకాయలు చెల్లించిన వారికి 90 శాతం సబ్సిడీ వర్తిస్తుందని ఆ తర్వాత చెల్లించేవారికి పన్నులపై వడ్డీ భారం పడుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పునరుద్ఘటించారు.

పెద్దపల్లి పట్టణంలోని తన చాంబర్లో శుక్రవారం అక్షరం ప్రతినిధితో మున్సిపల్ కమిషనర్ పన్నుల బకాయి విషయమై మాట్లాడారు.

పెద్దపల్లి పట్టణంలో ఇప్పటివరకు 6.52 కోట్ల రూపాయల పన్నుల బకాయిలు ఉండగా ఇప్పటివరకు 3.55 కోట్ల రూపాయలు వసూలు అయినట్టు ఆయన తెలిపారు. ఇప్పటివరకు 54.51% పన్నులు మాత్రమే వసూలు అయినట్టు ఆయన వివరించారు.

ఇంకా 2.96 కోట్ల రూపాయలు పన్నుల బకాయిలు చెల్లించాల్సి ఉందని ఆయన తెలిపారు. పట్టణ ప్రజలు ప్రభుత్వం కల్పించిన రాయితీ సౌకర్యాన్ని సద్విని చేసుకోవాలని సూచించారు.

పట్టణ పరిధిలో పన్నుల బకాయి కారణంగా అభివృద్ధి కుంటుపడిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కల్పించిన రాయితీ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా పట్టణ ప్రజలకు ఆర్థిక భారం తగ్గడంతో పాటు మున్సిపల్ ఆదాయం పెరుగుతుందని తద్వారా అభివృద్ధికి ప్రయోజనకరంగా ఉంటుందని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తెలిపారు.

పెద్దపల్లి పట్టణ ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ సౌకర్యాన్ని సద్విని తీసుకొని పట్టణ ప్రగతి కోసం పాటుపడాలని ఆయన కోరారు.




## పెండింగ్ లో ఉన్న ధరణి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి...

మెదక్, బ్యూరో, హత్నూర, మార్చ్,22( అక్షరం న్యూస్):

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని పెండింగ్ లో ఉన్న ధరణి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏ ఐ ఎస్ ఎస్ డి రాష్ట్ర ఉపా అధ్యక్షులు సాయమోళ్ల నర్సింగ్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి పెండింగ్ లో ఉన్న ధరణి భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ పెట్టాలి అనేక ఏళ్ళుగా పెండింగ్ లో ఉన్న ధరణి భూ సమస్యలు పరిష్కారించాలి రైతులు ఈ సమస్యపై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరువ తీసుకొని భూ సమస్యపై పరిష్కరించాలని ఏ ఐ ఎస్ ఎస్ డి నర్సింగ్ రాజ్ డిమాండ్ చేస్తూ ఒక ప్రకటనలో తెలిపారు.

# అట్టహాసంగా తొలి మ్యాచ్ ప్రారంభోత్సవం



మార్చ్,22( అక్షరం న్యూస్): గంటల కొద్దీ నిరీక్షణ ముగిసింది. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణం రానే వచ్చింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్17వ సీజన్ ప్రారంభమైంది. సీఎస్కే వర్సెస్ ఆర్సీబీ తొలి మ్యాచ్ ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. బాలీవుడ్ నటులు అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ తమ అద్భుతమైన డ్యాన్స్‌తో ప్రేక్షకులను అలరించారు. డ్యాన్స్ అనంతరం సోనూ నిగమ్, ఏఆర్ రెహమాన్ తమ గాత్రాల్లో మ్యాజిక్‌ను చాటారు. ఈ స్టార్లను చూసి స్టేడియంలో మ్యాచ్ చూసేందుకు వచ్చిన ప్రేక్షకులు డ్యాన్స్ చేస్తూ కనిపించారు. ఇప్పుడు కలర్‌ఫుల్ ఐపీఎల్ ప్రోగ్రామ్ వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో ఎక్కువగా వైరల్ అవుతున్నాయి. వాస్తవానికి, బాలీవుడ్ నటులు అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ బడే మియాన్ ఛోటే మియాన్ పాటలో ప్రదర్శనను దొంగిలించారు. అక్షయ్ కుమార్ స్టేజ్‌పై అద్భుతంగా నటించి అభిమానులను ఎంతగానో అలరించాడు. జై-జై శివ శంకర్, హరే కృష్ణ హరే రామ్, చురకే దిల్ మేరా, దేశీ బాయ్, బాలా-బాలా, మస్త్ మలన్ ఝూమ్, హిందుస్తానీ వంటి అనేక పాటలపై అక్షయ్ డ్యాన్స్ చేశాడు. ఇంతలో, టైగర్ ష్రాఫ్ వేదికపై డ్యాన్స్ స్టంట్స్ చేస్తూ కనిపించాడు. వీరిద్దరి వీడియో సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది, ఇందులో అక్షయ్-టైగర్ తమ చేతుల్లో త్రివర్ణ పతాకాన్ని పట్టుకుని మైదానం మొత్తాన్ని చుట్టుముట్టారు. అక్షయ్ బైక్ నడుపుతుండగా, టైగర్ చేతిలో భారత జెండా పట్టుకుని కనిపించాడు. ఈ దేశభక్తి గీతాన్ని చూసి స్టేడియంలో కూర్చున్న వారంతా డ్యాన్స్ చేయడం ప్రారంభించారు. అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ తర్వాత, సోనూ నిగమ్, ఏఆర్ రెహమాన్ తమ గాత్రాల మ్యాజిక్‌ను విస్తరించారు. వీరిద్దరూ వందేమాతరం, మా తుజే సలామ్, మై హూన్ బందా వంటి పాటలతో అందరినీ పిచ్చెక్కించారు. మోహిత్ చౌహాన్ ఏ మసకాలి ఉద్ మత్కాలి పాటకు అభిమానులు డ్యాన్స్ చేశారు. నీతి మోహన్, సోనూ నిగమ్, మోహిత్ చౌహాన్ కలిసి తాల్ సే తాల్ మిలావ్ పాటతో ప్రదర్శనలో అభిమానులను ఆకట్టుకున్నారు.

## లాజిక్‌లోకి వెళ్లకుండా నవ్వుకోవచ్చు

**ఓం భీమ్ బుష్' చిత్రం రివ్యూ**



శ్రీవిష్ణు కథానాయకుడిగా నటించిన 'ఓం భీమ్ బుష్' చిత్రం కామెడీ ట్రాక్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీవిష్ణుకి తోడుగా కామెడీ గ్యాంగ్ ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ తోడు కావడం... ప్రచార చిత్రాలూ ఆసక్తిని రేకెత్తించచడంతో సినిమాపై మంచి అంచనాలే నెలకొన్నాయి. లెగసీ యూనివర్సిటీలో పీహెచ్‌డీ విద్యార్థులు బ్యాంగ్ బ్రదర్స్ క్రిష్ (శ్రీవిష్ణు), వినయ్ గుమ్మడి (ప్రియదర్శి), మ్యాడీ రేలంగి (రాహుల్ రామకృష్ణ). వీళ్లు చేసే పనులు భరించలేక తక్కువ సమయంలోనే ముగ్గురికీ డాక్టరేట్లు ఇచ్చి పంపించేస్తాడు కళాశాలలోని ప్రొఫెసర్. దాంతో భైరవపురం చేరుకుంటారు. యూనివర్సిటీ జీవితంలాగే ఆ ఊళ్లో కూడా జల్సాగా బతకాలని నిర్ణయించుకుని సైంటిస్టుల అవతారమెత్తుతారు. ఎ టు జెడ్ సర్వీసెస్ పేరుతో ఓ దుకాణం తెరిచి ఎలాంటి సమస్యలకైనా పరిష్కారం చూపిస్తామని ప్రచారం చేసుకుంటారు. కానీ ఈ ముగ్గురూ నిజమైన సైంటిస్టులు కాదని, ఊరి జనాల్ని బురిడీ కొట్టిస్తున్నారనే విషయం బయట పడుతుంది. దాంతో ఊరి సర్పంచ్ ఓ పరీక్ష పెడతాడు. సంపంగి మహల్‌లో ఉన్న నిధిని కనిపెట్టి తీసుకొస్తే నిజమైన సైంటిస్టులని నమ్ముతామని చెబుతాడు. దెయ్యం ఉన్న ఆ మహల్‌లోకి నిధి కోసం వెళ్లాక ఈ బ్యాంగ్ బ్రదర్స్‌కి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? ఇంతకీ ఆ మహల్‌లో ఉన్న సంపంగి దెయ్యం కథేమిటి? అసలు వాళ్లు నిధిని తీసుకొచ్చారా? తదితర విషయాలు తెరకెక్కించారు. నో లాజిక్ ఓన్లీ మేజిక్ అంటూ ఉపశీర్షికలో సూచించినట్టే లాజిక్‌తో సంబంధం లేకుండా కేవలం మేజిక్‌నే నమ్ముకుని తెరకెక్కించిన సినిమా ఇది. 'జాతిరత్నాలు' తరహాలో ముగ్గురు స్నేహితుల క్రేజీ ప్రయాణానికి.... హారర్ కామెడీతో కూడిన ఓ కాన్సెప్ట్‌ని జోడించి కథని అల్లుకున్నాడు దర్శకుడు. దెయ్యాలు, ఆత్మలు అంటేనే ఆ కథల్లో లాజిక్స్‌ని వెదక్కూడదు. దెయ్యం భయపెట్టిందా లేదా అనేది చూడాలంతే. లాజిక్స్ జోలికి వెళ్లకుండా పాత్రలతోపాటే ప్రయాణం చేస్తే మాత్రం బ్యాంగ్ బ్రదర్స్ అక్కడక్కడా కొన్ని నవ్వుల్ని పంచుతారు. సంపంగి దెయ్యం కూడా కొద్దిమేర భయపెట్టి థ్రిల్ చేస్తుంది. స్నేహితులైన బ్యాంగ్ బ్రదర్స్ కళాశాలలోకి చేరి ప్రొఫెసర్‌ని మాటలతో బురిడీ కొట్టించడం నుంచి కథ మొదలవుతుంది. ఆ కథ భైరవపురం చేరుకున్నాక, ఆ తర్వాత ఊళ్లో ఎ టు జెడ్ సర్వీసెస్ మొదలయ్యాక అసలు సిసలు హంగామాకి తెర లేస్తుంది. ముగ్గురూ చేసే క్రేజీ పనులు నవ్విస్తాయి. ద్వితీయార్ధంలో కథంతా కూడా సంపంగి మహల్‌లోనే సాగుతుంది. అక్కడ దెయ్యం రాహుల్ రామకృష్ణనీ, ప్రియదర్శినీ భయపెట్టే సన్నివేశాల్లో పండిన హారర్, కామెడీ సినిమాపై ప్రభావం చూపిస్తుంది.


# మిస్టర్ బచ్చన్ షూటింగ్ ప్రారంభం



మార్చ్,22( అక్షరం న్యూస్):

మాస్ మహారాజా రవితేజ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. అయితే ఈ మధ్యకాలంలో ఆయన నటించిన చిత్రాలేమీ ఊహించిన స్థాయిలో ప్రేక్షకాదరణ పొందలేదు. తాజాగా రాబోయే చిత్రంతో ఎలాగైనా హిట్ అందుకోవాలని కసిగా కసరత్తులు చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన హరీష్ శంకర్ దర్శకత్వంలో 'మిస్టర్ బచ్చన్' సినిమా చేస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. ఈ చిత్రం షూటింగ్ షెడ్యూల్ లక్నోలో షురూ అయిందని తెలుస్తోంది. త్వరలోనే రవితేజ సెట్స్‌లో జాయిన్ కాబోతున్నారు. లక్నోలో కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారని సమాచారం. అలాగే ఈ షెడ్యూల్‌తో 50 శాతం సినిమా పూర్తి కాబోతుందని తెలుస్తోంది. రవితేజ ఇప్పటికే షూటింగ్ నుంచి విరామం తీసుకొని ఫ్యామిలీ వెకేషన్ కోసం యూఎస్ వెళ్లి తిరిగొచ్చిన విషయం తెలిసిందే. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే రవితేజ సరసన హీరోయిన్‌గా నటిస్తోంది. ఇటీవల విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో రవితేజ తన ఫేవరేట్ లెజెండరీ యాక్టర్ అమితాబ్ పోజ్‌లో కనిపిస్తూ ఫ్యాన్స్‌ని అలరించారు. మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నాడు. రవితేజ బిగ్‌బి అమితాబ్ బచ్చన్‌కు వీరాభిమాని అన్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు మిస్టర్ బచ్చన్ టైటిల్ పెట్టడంతో సినిమాపై మరింత క్యూరియాసిటీ పెరిగింది. 'మిస్టర్ బచ్చన్..నామ్ తో సునా హోగా' అని రవితేజ చెప్పిన డైలాగ్‌తో ఈ సినిమా గ్రాండ్‌గా లాంఛ అయింది. రవితేజ కథానుగుణంగా అమితాబ్‌బచ్చన్ అభిమానిగా కనిపిస్తారని సమాచారం. ఈ చిత్రానికి ఆయనంక బోస్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ప్రొడక్షన్ డిజైనర్‌గా అవినాష్ కొల్లా వర్క్ చేస్తున్నారు.

## సైలెంట్‌గా ఓటిటిలోకి ఆపరేషన్ వాలంటైన్




హీరో వరుణ్ తేజ్ , మాజీ మిస్ యూనివర్స్ మానుషి చిల్లర్ నటించిన చిత్రం ఆపరేషన్ వాలెంటైన్ . వార్ డ్రామా నేపథ్యంలో పాన్ ఇండియా కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రానికి శక్తి ప్రతాప్ సింగ్ హడ దర్శకత్వం వహించాడు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్కు డెడికేట్ చేస్తూ తెరకెక్కించిన ఈ చిత్రం మార్చి 2న గ్రాండ్‌గా విడుదలైంది. కాగా ఇప్పుడు సైలెంట్‌గా ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తోంది. కేవలం 20 రోజుల్లోనే పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలోకి డిజిటల్ డెబ్యూ ఇచ్చింది. ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. త్వరలోనే దక్షిణాది ప్రధాన భాషల్లో రిలీజ్ చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు మేకర్స్. ఇక హిందీ వెర్షన్ థియేటర్లలో విడుదలైన తర్వాత 56 రోజులకు డిజిటల్ డెబ్యూ ఇవ్వనుంది. ఈ చిత్రంలో నవ్‌దీప్, రుహానీ శర్మ, పరేశ్ పహుజ, శతఫ్ ఫిగర్, సంపత్, అలీ రెజా కీలక పాత్రల్లో నటించారు. ఏరియల్ డ్రామాగా వచ్చిన ఈ మూవీ మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. మరి ఓటీటీలో ఎలాంటి రెస్పాన్స్ రాబట్టుకుంటుందో చూడాలి. ఆపరేషన్ వాలెంటైన్ లో వరుణ్ తేజ్ ఫైటర్ పైలట్‌గా నటించగా.. మానుషి చిల్లర్ రాడార్ ఆఫీసర్‌గా కనిపించింది. వాస్తవ సంఘటనల స్ఫూర్తితో తెలుగు, హిందీ బై లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కిన ఈ మూవీని యాడ్ ఫిల్మ్ మేకర్, సినిమాటోగ్రఫర్, వీఎఫ్ఎక్స్ స్పెషలిస్ట్ శక్తి ప్రతాప్ సింగ్ హడ డైరెక్ట్ చేశాడు.

# నూతన దంపతుల ఒత్తిడి సమస్యలపై చిత్రం

మార్చ్,22( అక్షరం న్యూస్):

కొత్తగా వివాహమైన దంపతులు ఎదుర్కొంటున్న సంతానోత్పత్తి, మానసిక ఒత్తిడి సమస్యలకు పరిష్కార మార్గం చూపే చిత్రంగా 'వెప్పం కులిర్ మళై' తెరకెక్కింది. 'కుట్రం కడిదల్' చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టరుగా జాతీయ అవార్డును అందుకున్న ఫాస్కల్ వేదముత్తు ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా మారారు. నిర్మాత ధీరవ్ ఇందులో హీరోగా నటించడమే కాకుండా, నిర్మాతగా వ్యవహరించారు. ఇస్మత్ బాను హీరోయిన్. సీనియర్ నటుడు ఎం.ఎస్. భాస్కర్ముఖ్య పాత్రను పోషించారు. ఈ సినిమా వివరాలను దర్శకుడు వెల్లడించారు. ఫాస్కల్ వేదముత్తుమాట్లాడుతూ... బాహ్య, సామాజిక అంశాలు మానసిక, శారీరక అస్థిరతకు దారి తీస్తాయనే అంశాన్ని ప్రధానంగా ఇందులో చూపించాం. ఈ మూవీ సింహభాగం మానవ సంబంధాలు, భావోద్వేగాలను అన్వేషించేలా సాగుతుంది. 'అసురన్' చిత్రంలో ఇస్మత్ బాను ఒక పాటలో కనిపించినప్పటికీ ఆమె నటన ద్వారా ప్రేక్షకుల్లో గుర్తింపు పొందారు. సీనియర్ నటుడు ఎంఎస్ భాస్కర్ పాత్ర చాలా బాగా వచ్చింది. అత్తగారి పాత్రను నటి రమ పోషించారు. అతి త్వరలో చిత్రాన్ని ప్రేక్షకులముందుకు తీసుకురానున్నామని తెలిపారు.



# బి వి ఆర్ ఐ టి ఆధ్వర్యంలో వల్డ్ వాటర్ డే కార్యక్రమం



మార్చి 22. అక్షరం న్యూస్):

వల్డ్ వాటర్ డే 2024 సందర్భంగా సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించారు సివిల్ విద్యార్థులు అధ్యాపకులు కళాశాల సమీపంలో రామచంద్రాపూర్ గ్రామంలోని ప్రజలకు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చెట్ల సంరక్షణ మరియు నీటి పొదుపుపై అవగాహన సదస్సు నిర్వహించారు అదేవిధంగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు క్విజ్ పోస్టర్ ప్రజెంటేషన్ మరియు సెమినార్ మీద పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రకటించారు ఈ సందర్భంగా విద్యార్థులను అధ్యాపకులను కళాశాల డైరెక్టర్ డాక్టర్. కె లక్ష్మీప్రసాద్ డాక్టర్. సంజయ్ దుబే మేనేజర్ బాపిరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో సివిల్ విభాగపతి డాక్టర్ కృష్ణారావు అధ్యాపకులు డాక్టర్ విజయ గౌరీ రూపా దేవి అభయ్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్‌లో చేరికలు ముమ్మరం

### కండువా కప్పకున్న హస్తినాపురం కార్పొరేటర్

హైదరాబాద్,మార్చి22(అక్షరం న్యూస్):

: కాంగ్రెస్‌లోకి వలసతు కొనసాగుతున్నాయి. హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు సమక్షంలో ఆమె కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం మాజీ చైర్మన్ ఈశ్వరమ్మయాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, జీహెచ్‌ఎంసీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు

## ఆయుధాలను అప్పగించండి: సిపి

హైదరాబాద్,మార్చి22(అక్షరం న్యూస్):

రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో లైసెన్స్‌డ్ ఆయుధాలను కలిగి ఉన్న వారు సంబంధిత పోలీస్టేషన్‌లలో వాటిని స్వాధీనం చేయాలని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికలు ముగిసే వరకు కొత్త ఆయుధ లైసెన్స్‌ల జారీని నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఆయుధాలను స్వాధీనం చేసుకుంటారు. తిరిగి వాటిని ఎన్నికలు ముగిసాక అప్పగిగస్తారు. ఈ సమయంలో కొత్త లైసెన్సులు జారీ చేయరు.

## డ్రగ్స్ సరఫరా గోడౌన్‌పై దాడులు

### 9కోట్ల విలువైన నిషేధిత మెపీడ్రిన్ డ్రగ్స్ స్వాధీనం

### సిగరెట్లలో పెట్టి విదేశాలకు తరలిస్తున్నట్లు గుర్తింపు

హైదరాబాద్,మార్చి22అక్షరం న్యూస్):

ఇటీవల కాలంలో నిషేధిత డ్రగ్స్ సరఫరాపై డ్రంగ్ కంట్రోల్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. నగరంలో పలు చోట్ల తనిఖీలు చేసిన అధికారులు నకిలీ మందులు తయారు చేస్తూ విక్రయిస్తున్న గోడౌన్‌లపై దాడులు నిర్వహించి మందులను సీజ్ చేస్తున్నారు. తాజాగా నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్న కంపెనీపై డ్రంగ్ కంట్రోల్ అధికారులు దాడులు చేశారు. హైదరాబాద్ శివారులో ఈ ఘటన చోటు చేసుకుంది. దాదాపు 9 కోట్ల రూపాయల విలువు చేసే డ్రగ్స్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారులు స్వాధీనం పరుచుకున్నారు. బొల్లారంలోని ఫ్యాక్టరీలో డ్రగ్స్ తయారు చేస్తున్నట్లుగా ఇంటర్ పోల్ సమాచారం అందింది. వెంటనే ఇంటర్ పోల్ సహాయంతో పీఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో డ్రగ్ కంట్రోల్ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో కంపెనీలో నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్నట్లుగా అధికారులు గుర్తించారు. దాదాపు 90 కిలోల మెపీడ్రిన్ డ్రగ్స్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గత పది సంవత్సరాల నుంచి డ్రగ్స్ తయారు చేసి విదేశాలకి తరలిస్తున్న కస్తూరి రెడ్డి నల్లపొడిని అరెస్ట్ చేశారు. సిగరెట్ ప్యాకెట్లలో డ్రగ్స్‌ను పెట్టి విదేశాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. కొంత వరకు హైదరాబాదులో కూడా డ్రగ్స్ సప్లై చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డ్రగ్స్ పట్టుబడటంపై డ్రగ్ కంట్రోల్ అధికారి కమలహాసన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇంటర్ పోల్ సహాయంతో డ్రగ్స్ రాకెట్టు గుట్టురట్టు చేశామని తెలిపారు. పీఎస్ఎన్ కంపెనీ పలు దేశాలకు డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నట్లుగా సమాచారం ఉందని కమలహాసన్ రెడ్డి వెల్లడించారు. సిగరెట్ ప్యాకెట్లలో డ్రగ్స్‌ను పెట్టి పదేళ్ల నుండి విదేశాలకు, బయటకు సప్లయి చేస్తున్నట్లు గుర్తించారు. నిందితుడిని డ్రగ్స్ కంట్రోల్ అధికారులు శుక్రవారం అరెస్టు చేశారు. హైదరాబాద్ నగర శివారు ఐడిఎ బల్లారంలో డ్రగ్స్ తయారుచేస్తున్నట్లు సమాచారం అందడంతో శుక్రవారం ఉదయం పిఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో డ్రగ్ కంట్రోల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అక్కడ నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించి 90 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పదేళ్ల నుంచి డ్రగ్స్‌ను తయారుచేసి విదేశాలకు తరలిస్తున్న కస్తూరిరెడ్డిని అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని అధికారులు తెలిపారు.

## మైలవరం దక్కించుకున్న వసంత

### టిడిపి జెండా ఎగరేస్తానని ప్రకటన

విజయవాడ,మార్చి22అక్షరం న్యూస్):

టీడీపీ మూడో జాబితా ఇవాళ విడుదలైంది. 11 శాసనసభ స్థానాలతో పాటు 13 ఎంపీ అభ్యర్థులను టీడీపీ ప్రకటించింది. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నుంచి ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ టికెట్ దక్కించుకున్నారు. ఇటీవలే ఆయన వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. ఇక టీడీపీ మైలవరం టికెట్ దక్కించుకున్నసందర్భంగా ఆయన సోషల్ మీడియా వేదికగా పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడి కి ధన్యవాదాలు తెలిపారు. 'నాపై నమ్మకం ఉంచి మైలవరం నియోజకవర్గ అసెంబ్లీ సీటు కేటాయించిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు. మైలవరం నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగిరెలా నియోజకవర్గం లోని ప్రతిఒక్క నాయకుడిని, కార్యకర్తలను సమన్వయపరుస్తూ నా ప్రయాణం కొనసాగిస్తా అని వసంత కృష్ణ ప్రసాద్ ట్విటర్ వేదికగా చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. వసంతకు టికెట్ కేటాయించడంపై మైలవరంలో టీడీపీ శ్రేణులు సంబరాల్లో మునిగి తేలుతున్నాయి. వసంత పేరు ప్రకటించడంతో మైలవరం ప్రధాన రహదారి పై, పార్టీ కార్యాలయం వద్ద నాయకులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. వసంత నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. అయితే ఇక్కడి టికెట్‌ను తొలుత మాజీ మంత్రి దేవినేని ఉమ కు కేటాయిస్తారని అంతా భావించారు. వసంత టీడీపీలో చేరే సమయంలో కూడా మైలవరం టికెట్ ఎవరికి కేటాయించినా తాను సహకరిస్తానన్నారు. కానీ అనూహ్యంగా మైలవరం టికెట్ వసంతకే దక్కింది. కాగా.. పొత్తులో భాగంగా టీడీపీ 144 అసెంబ్లీ, 17 పార్లమెంటు స్థానాల్లో పోటీ చేయనున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా ఇప్పటికే 128 శాసనసభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది.

# సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవితకు ఎదురుదెబ్బ

### బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లాలని సూచన

న్యూఢిల్లీ,మార్చి22 (అక్షరం న్యూస్):

సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవితకు ఎదురుదెబ్బ తగిలింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టునే ఆశ్రయించాలని సుప్రీం ధర్మాసనం సూచించింది. తన అరెస్ట్ చట్టవిరుద్ధమంటూ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం విచారణ నిర్వహించింది. రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించి కవిత లేవనెత్తిన అంశాలను గతంలో విజయ్ మదన్ లాల్ కేసుకు సుప్రీం ధర్మాసనం జత చేసింది. రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలను మాత్రమే విచారణ జరుపుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. బెయిల్ తాము ఇవ్వలేమని, ఎవరైనా కింది కోర్టును మొదట ఆశ్రయించాల్సిందేనని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. 6 వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లాలని పిటిషనర్‌కు సూచించింది. బెయిల్ తాము ఇవ్వలేమని, ఎవరైనా కింది కోర్టును మొదట ఆశ్రయించాల్సిందేనని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. కవిత కేసు జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. కవిత తరపున కపిల్ సిబల్ (ఐజూతి ఘాతిశిజీ) వాదనలు వినిపించారు. కాగా.. ఈడీ అరెస్టును సవాల్ చేస్తూ కవిత పిటిషన్ దాఖలు చేశారు. క్రిమినల్ ప్రొసీడింగ్స్ క్వాష్ చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలైంది. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై ఇవాళ విచారణ జరిగింది. ఇదే కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్‌ను సైతం ఈడీ అరెస్టు చేసింది. కేజీవ్రాల్ అరెస్ట్ పై అత్యవసర విచారణకి సుప్రీంకోర్టు అంగీకరించింది.

# పెరుగుతున్న విద్యుత్ వాడకం

### వేసవి డిమాండ్‌తో అధికారుల అప్రమత్తం

హైదరాబాద్,మార్చి22((అక్షరం న్యూస్):

వేసవి ప్రారంభంతో తెలంగాణలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. ఇది ఏటా జరిగగే ప్రక్రియే. నిరతంర విద్యుత్ సరఫరా కారణంగా ప్రజలు కూడా బిల్లులకు వెరవకుండా వాడేస్తున్నారు. గత నాలుగైదు రోజులు వాతావరణంలో కొంత మార్పుతో చల్లగా ఉన్నా మళ్లీ ఎండవేడిమి అందుకుంది. దీంతో వినియోగంలో ఆల్‌టైమ్ రికార్డు త్వరలో నమోదుకానుందని విద్యుత్ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ వచ్చిన నాటి పరిస్థితితో పోల్చుకుంటే ప్రస్తుతం డిమాండ్ అధికమని అంటున్నారు. ముమ్మందు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతున్నారు. విద్యుత్ ప్రసారంలో సమస్యలు రాకుండా చూడాలని సిఎం రేవంత్ రెడ్డి కూడా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కొందరు విద్యుత్ సమస్యలు సృష్టించాలని చూసినా..వెంటనే గుర్తించి అలాంటి వారికి కత్తెర వేశారు. విద్యుత్ వినియోగం పెరగగనుండడంతో కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణలో కరెంటు డిమాండ్ ఆల్ టైమ్ రికార్డుకు దగ్గర్లో ఉంటోంది. గత ఏడాది మార్చి చివర్లో 13 వేల 688 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ను అధిగమించింది. అయితే గతేడాది అత్యధికంగా నమోదైన విద్యుత్ డిమాండ్.. ఈ ఏడు ఇప్పటికే అధికమించింది. ఈ నెలాఖరు లోగా 14 వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో అంతకుమించి విద్యుత్ డిమాండ్ పెరిగింది.

అప్పటితో పోలిస్తే కరెంటు కనెక్షన్లు కూడా పెరిగాయి. దీంతో ఎండాకాలం ప్రారంభంలోనే రాష్ట్రంలో కరెంట్ డిమాండ్ పెరుగుతోందని అధికారులు అంటున్నారు. ఇటు ఉక్కపోత కూడా ప్రారంభం కానుండడంతో కొన్ని రోజుల్లోనే కరెంటు వినియోగం 14 వేల మెగావాట్లు దాటే అవకాశం ఉందని లెక్క కడుతున్నారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టపరిచేందుకు విద్యుత్ శాఖ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. అలాగే విద్యుత్ నష్టాలను తగ్గించడం కోసం నాణ్యత కలిగిన మీటర్ల ఏర్పాటు, అధిక సామర్థ్యం ఉన్న కండక్టర్లు మార్చడం వంటివి చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. ఏడాదికి వెయ్యి యూనిట్లకు పైగా తలసరి విద్యుత్ వినియోగం జరిగే రాష్ట్రాల్లో తెలంగాణ అత్యధికంగా 10 శాతం వృద్ధిరేటు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.

# ఖమ్మంపై ఎటూ తేల్చుకోలేకపోతున్న పార్టీలు







### కాంగ్రెస్, బిజెపిల్లో ఎటూ తేలని అభ్యర్థుల వ్యవహారం

### నామా బిజెపిలోకి జంప్ అవుతారని ప్రచారం

ఖమ్మం,మార్చి22అక్షరం న్యూస్):

ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి విషయంలో కాంగ్రెస్, బిజెపిలు ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటికే బిఆర్ఎస్ ఆ పార్టీ నేత నామా నాగేశ్వర రావును మరోమారు తమ అభ్యర్థిగా ప్రకటించింది. అయితే అభ్యర్థుల ఎంపికలో బిజెపి, కాంగ్రెస్ ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. ఇక్కడి నుంచి పోటీపడిన ప్రధాన పోటీదారు రేణుకాచౌదరి రాజ్యసబకు ఎంపిక కావడంతో సమస్య కొంత తీరింది. అయినా అక్కడ కాంగ్రెస్‌కు గట్టి అభ్యర్థులు కానరావడం లేదు. బిజెపి పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఎవరు వస్తారా అని బిజెపి ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో బీజేపీలో ఖమ్మం ఎంపీ టికెట్ హీట్ పెంచుతోంది. టికెట్ హామీతోనే బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పిన జలగం వెంకట్రావు కాషాయ కండువా కప్పుకున్నారు. దీంతో ఖమ్మం నుంచి జలగం వెంకట్రావు అభ్యర్థిత్వం దాదాపు ఖరారైంది. కానీ చివరి నిమిషంలో ఖమ్మం టికెట్‌ను బీజేపీ పెండింగ్‌లో పెట్టింది. అయితే ఖమ్మం బీజేపీ టికెట్ తనదేనని జలగం వెంకట్రావు చెబుతున్నారు. ఖమ్మం టికెట్‌పై పార్టీ సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.ఖమ్మం, వరంగల్ బీజేపీ అభ్యర్థులపై బిజెపి స్పష్ట ఇవ్వాల్సి ఉంది. వరంగల్, ఖమ్మం స్థానాలను బీజేపీ పెండింగ్‌లో పెట్టింది. వరంగల్ బీజేపీ టికెట్ ఆరూరి రమేష్‌కు దాదాపు ఖరారైనట్టు సమాచారం. ఖమ్మం స్థానంపై తర్జన భర్జనలో కమలం పార్టీ ఉంది. మరోవైపు ఖమ్మం సిట్టింగ్ ఎంపీ, బీఆర్ఎస్ నేత నామా నాగేశ్వరరావు బీజేపీలో చేరతారని తాజాగా ప్రచారం జరుగుతోంది. ఇంకోవైపు ఖమ్మం టిక్కెట్ ఆశించి..

బీఆర్ఎస్ నేత జలగం వెంకట్రావు బీజేపీలో చేరారు. ఖమ్మం టికెట్ తనకే దక్కుతుందన్న విశ్వాసం ఉందని పేర్కొన్నారు. ఎంపీ సీటు కోసం పలువురు బీజేపీ నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఆ పార్టీ జాతీయ నేతలను కలిసి పోటీచేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఖమ్మం పార్లమెంట్ టికెట్ రేసులో పలువురు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఖమ్మం లోక్‌సభ సీటు ఆశిస్తున్నవారిలో ఈవీ రమేష్, వాసుదేవరావు, రంగాకిరణ్, గల్లా సత్యనారాయణ ఉన్నారు. మరోవైపు దక్షిణ తెలంగాణపై కమలం పార్టీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. నల్లగొండ, ఖమ్మం పార్లమెంట్ స్థానాల్లో బలమైన అభ్యర్థులను నిలబెట్టాలని బీజేపీ నిర్ణయించింది. మరోవైపు నామా బీజేపీలో చేరితే.. బీఆర్ఎస్ తరుపున పువ్వాడ అజయ్‌ను ఎంపీ అభ్యర్థిగా రంగంలోకి దింపే అవకాశం ఉంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న మూడు కుటుంబాలు కూడా ఖమ్మం జిల్లాలో బలమైన రాజకీయ నేపథ్యాన్ని కలిగి ఉన్నాయి. మొత్తానికి ఖమ్మం జిల్లాలో ఈసారి లోక్‌సభ ఎన్నిక మాత్రం రాష్ట్రంలోనే హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో కాంగ్రెస్, బిజెపిల అభ్యర్థులు ఎవరన్నది ఇప్పుడు చర్చగా మారింది.

# బిజు జనతాదళ్ ఎమ్మెల్యే మృతి

భువనేశ్వర్,మార్చి22అక్షరం న్యూస్):

ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బిజు జనతా దళ్ ప్రముఖ నేత దామోదర్ రౌత్ (83) మరణించారు. కిడ్నీ సమస్యలతో శుక్రవారం ఉదయం ఆయన మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి బిజూ పట్నాయక్‌కు సన్నిహితులుగా మెలిగారు. ఆయనకు ఓ కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 1974 నుండి దామోదర్ రౌత్ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆయన పంచాయితీ రాజ్ శాఖ, ఆరోగ్యం, వ్యవసాయం సహా వివిధ హోదాల్లో పనిచేశారు. పంచాయితీ రాజ్ వ్యవస్థలోని పలు సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారు. రౌత్ చివరిసారిగా 2014 నుండి 2019 వరకు బాలికుడ- ఎర్సమా నియోజవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం 2019 ఎన్నికలకు ముందు బిజెపిలో చేరినప్పటికీ.. వెంటనే తిరిగి బిజెడిలో చేరారు. ఇటీవల బిజెడి ఆయనపై విధించిన బహిష్కరణ వేటుని రద్దు చేసింది.

దామోదర్ రౌత్ మృతికి ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సంతాపం తెలిపారు. ఇది ఒడిశా రాజకీయాల్లో కోలుకోలేని నష్టమని, ఆయన సేవలు అమూల్యమైనవని అన్నారు.

## నీటిని పొదుపు చేయడం మన బాద్యత

- డాక్టర్ అనితా రెడ్డి



**హన్మకొండ జిల్లా /బాలసముద్రం /అక్షరం న్యూస్ :** ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా అనురాగ్ హెల్పింగ్ సొసైటి ఆధ్వర్యంలో డాక్టర్ అనితా రెడ్డి హన్మకొండ బాలసముద్రంలోని ఆనంద నిలయం బాలికల హాస్టల్ నందు నీటి విలువ పై అవగాహన సదస్సును ,పిల్లలచే నీటి ని పొదుపు గా వాడుతామని దుర్వినియోగం చేయమని డాక్టర్ అనితా రెడ్డి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ మానవులు చేస్తున్న తప్పులకు భుగర్భజలాలు తక్కువ అవుతున్నాయని అడవుల కొట్టి వేత,కాంక్రీటు యుగం ఇండ్లలో చెట్లు పెంచకపోవడం,పకృతిని నిర్లక్ష్యము చేయడం తో వర్షలు తక్కువ పడుతున్నాయని,అవసరానికి మించి నీటిని వాడడం వృధా చేయడం తో కొన్ని చోట్ల నీటి కొనుక్కొని వాడవలసి వస్తుందని, ఇప్పడి కైనా దీనిపై దృష్టి పెట్టడం అవసరమని లేదంటే భవిష్యత్తులో నీటి ఎద్దడి ని తట్టు కోవడం చాలా కష్టం అని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు , ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, వార్డెన్ సుజాత పిల్లలు ,సిబ్బంది పాల్గొన్నారు.?

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హన్మకొండ జిల్లా /కుమార్ పల్లి /అక్షరం న్యూస్ :**రంజాన్ పవిత్ర మాసం లో ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నాడు. శుక్రవారం హనుమకొండ లోని మర్కజీ మసీదు లో ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాల్గొన్నాడు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 30 రోజులపాటు ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపడతారని, ఉపవాస దీక్ష ముగిసే సమయంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు అందులో మతాలకు అతీతంగా ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నాడు. రాబోయే రంజాన్ మాసాన్ని ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నాడు. ఈ కార్యక్రమంలో , కాంగ్రెస్ నాయకులతోపాటు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## తనిఖీల్లో రూ.17.40 లక్షల స్వాధీనం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 22/ అక్షరం న్యూస్ :** ఎలాంటి రశీదులు ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న భారీనగదును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పోలీసుస్టేషన్ పరిధిలోని శాస్త్రీపురం ఏరియాలో వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఆదిత్య అనే వ్యక్తి రూ. 17.40 లక్షలు తీసుకొని వెళ్తుండగా అధికారులు ఆపారు. అతని వద్ద ఉన్న నగదును చూసి అందుకు సంబంధించిన వివరాలు తెలియజేయాలని ప్రశ్నించారు. కానీ అతని వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఆ నగదును స్వాధీనం చేసుకొని డీటీవోకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

## కేటీఆర్ ఇలాకాలో రోజురోజుకు పెరుగుతున్న బిఆర్ఎస్ పార్టీ రాజీనామాలు

-ముగ్గురు కౌన్సిలర్లు రాజీనామా.. కాంగ్రెస్ పార్టీలో చేరిక





**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ మార్చ్ 22 (అక్షరం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నుండి కేటీఆర్ ఇలాకా సిరిసిల్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రోజురోజుకు రాజీనామాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. శుక్రవారం రోజున సిరిసిల్ల మున్సిపల్ 25వ వార్డు కురిక్యాల రవి, 21 వ వార్డు వేముల రవి, ఏడవ వార్డు రెడ్డి నాయక్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రాజీనామా చేసి సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, గడ్డం నరసయ్య, గోలి వెంకటరమణ, కత్తెర దేవదాస్, బొప్ప దేవయ్య, వైద్య శివప్రసాద్, మాజీ కౌన్సిలర్ మడుపు శ్రీదేవి, వనిత తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం పక్కాగా పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించాలి

- పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్
- గతం కంటే పోలింగ్ శాతం పెరిగేలా ప్రణాళికబద్ధంగా చర్యలు
- ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన మేర సదుపాయాల కల్పన
- ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు పాటిస్తూ నగదు, మద్యం, అభరణాల జప్తు ప్రక్రియ
- ఎన్నికల సందర్భంగా అనుమతులను నిష్పక్షపాతంగా అందించాలి
- బ్యాంకర్లతో సమన్వయం చేసుకుంటూ అనుమానాస్పద లావాదేవీలపై ప్రత్యేక ఫోకస్
- అక్రమ నగదు పంపిణీ నివారణకు కట్టుదిట్టమైన చర్యలు
- లోక్ సభ సాధారణ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏ.ఆర్.ఓ లతో సమీక్షించిన పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్





**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -22 అక్షరం న్యూస్:** నిబంధనల ప్రకారం పక్కాగా పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించాలని, దానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి పార్లమెంటరీ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్, జగిత్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్, మంచిర్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాహుల్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ లతో కలిసి లోక్ సభ ఎన్నికల నిర్వహణపై ఏ.ఆర్.ఓ లతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు రూపొందించుకున్న ప్రణాళికను ఈ సందర్భంగా ఏ.ఆర్.ఓ లు తెలియజేశారు. పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, పోలింగ్ శాతం పెరిగేలా ఓటర్ అవగాహన కార్యక్రమాలను ప్రత్యేక కార్యాచరణతో చేపట్టాలని అధికారులకు సూచించారు. మంచిర్యాల, రామగుండం వంటి అర్బన్ ప్రాంతాలలో ఓటరు నమోదు పెరిగేలా ప్రత్యేక కార్యక్రమలు అమలు చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మేర సదుపాయాలు కల్పించాలని, పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రోడ్లు , పోలింగ్ కేంద్రాలకు త్రాగునీటి సౌకర్యం మొదలగు పనులు నిబంధనలు పాటిస్తూ చేపట్టాలని అన్నారు. ప్రతి ఒక్క ఓటరుకు ముందస్తుగా ఓటర్ స్లిప్పులు అందేలా చూడాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రచార సభల నిమిత్తం వీలైనంత వరకు విద్యా సంస్థల మైదానాలను కేటాయించవద్దని అన్నారు. ఎన్నికల సమయంలో నగదు, ఆభరణాలు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు తప్పని సరిగా పాటించాలని, సామాన్యులను అనవసరంగా ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు. పార్లమెంట్ పరిధిలో విధులు నిర్వహించే ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఇతర బృందాలకుఅవసరమైన శిక్షణ అందించాలని, 24 గంటల పాటు 3 షిఫ్టులలో ఎన్నికల విధులు జరగాలని , ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి లో పని తీరు లైవ్ కెమేరాల ద్వారా ఎప్పటికప్పుడు ఎన్నికల పరిశీలకులు గమనిస్తున్నందున వారు మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో రైల్వే స్టేషన్లో, బస్టాండ్ లో ప్రత్యేకంగా ఉంటే అక్కడ తప్పనిసరిగా ఒక ఎస్.ఎస్.టి ఏర్పాటు చేయాలని అన్నారు. ఎస్.ఎస్.టి లను ఒకేచోట కాకుండా ప్రతి 20 రోజులకు లోకేషన్ మార్పు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నేపథ్యంలో బ్యాంకర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి అనుమానస్పద లావాదేవీల వివరాలు ఎప్పటికప్పుడు అధికారులకు అందించేలా చూడాలని అన్నారు. ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో జరగాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ హక్కు వినియోగించే అవకాశం కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈవీఎం యంత్రాలు డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలను పక్కాగా ఏర్పాటు చేయాలని అన్నారు. సెక్టార్ అధికారులు క్షేత్రస్థాయిలో అధికారులతో సమన్వయం చేసుకొని వారి విధులు పక్కగా నిర్వహించేలా చూడాలని సూచించారు.

ఎన్నికల సందర్భంగా అవసరమైన అనుమతులను అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఏ.ఆర్.ఓ లు అందిస్తారని, హెలిపాడ్ అనుమతులను ఏ జిల్లాలో ఉంటే ఆ జిల్లా ఎన్నికల అధికారులు అందిస్తారని, పార్లమెంటు స్థాయి వాహన అనుమతులు రిటర్నింగ్ అధికారి కార్యాలయం అందిస్తుందని, ప్రచార వాహనాలు అనుమతులు ఏ.ఆర్.ఓ, వాహనాలలో ప్లే చేసే కంటెంట్ కు ఎంసిఎంసి కమిటీ అనుమతి తప్పనిసరి అన్నారు. సి-విజల్ యాప్ విస్తృతంగా వినియోగించేలా అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో ఉన్న బెల్టు షాపులను అరికట్టాలని, ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం వల్నరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ తప్పనిసరిగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో మంచిర్యాల, చెన్నూర్, మంథని, పెద్దపల్లి ఆర్డీవోలు, డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవుడి భూమికి శరగోపం పెట్టిన ఘనుడు











- దేవాదాయ భూమిలో చేపట్టిన నిర్మాణాలు కూల్చివేసిన అధికారులు
- దేవాలయ భూములను లీజుకు ఇవ్వడం జరుగుతుంది. ఈఓ అరుణ కుమారు
- దేవాలయ భూముల్లో ఎవరైనా కబ్జా చేయాలని చూసినా నిర్మాణాలు చేపట్టాలని ప్రయత్నించాం వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 22/ అక్షరం న్యూస్ :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అధికారులు అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులుపించారు. నెక్నాంపూర్ లో దేవాదాయ శాఖ భూమిలో వెలసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేతలు చేపట్టారు. రెవెన్యూ అధికారుల సహకారంతో భారీ పోలీసు బందోబస్తు నడుమ ఈ కూల్చివేతలకు దేవాదాయ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఓ రియాల్టర్ అక్రమంగా కోట్ల రూపాయల భూమిని కబ్జా చేసి పహారీ గోడలు నిర్మిస్తుండటంతో అధికారులు చర్యలు తీసుకున్నారు. తెల్లవారుజామునే కూల్చివేత ప్రక్రియను అధికారుల బృందం చేపట్టారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శేఖర్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 112, 116, 125, లో శ్రీ గణేష్ దేవాలయం పేరిట 28 ఎకరాల 24 గంటలు భూమి ఉండేది అన్నారు. సర్వే నెంబర్ 125 లో కొన్ని నిర్మాణాలకు గుర్తించాము వాటికి కూడా నోటీసు ఇవ్వడం జరుగుతుందన్నారు. కోర్టు ఆదేశాల మేరకు వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. దేవాదాయ భూములో ఎవరైనా నిర్మాణాలు చేస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఒక ఫుడ్ కోర్టుకు ఓ నిర్మాణానికి నోటీసులు ఇవ్వడం జరిగిందని వివరించారు. ఎండోమెంట్ భూములు కొనుగోలు చేసిన మోసపోవద్దని ఈవో అరుణ కుమారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో ఈవో ఆంజనేయులు, ఈవో నరేందర్, రెవెన్యూ అధికారి హరిత, ఆర్ఐ విక్రమ్ రెడ్డి, ఎస్.ఐ అశోక్ వర్మ, ఎండోమెంట్ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిత్వంపై కాంగ్రెస్ పునరాలోచన చేయాలి

- మీ ప్రభుత్వ ఏర్పాటులో మాదిగల భాగస్వామ్యం లేదా కుటుంబ పాలనను అంతమొందించి ప్రజా పాలనను అందిస్తానన్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో కుటుంబ పాలనకు తెరతీసారు
- మాదిగలను విస్మరిస్తే తిరుగు బాటు తప్పదు
- మాదిగ ఐక్య వేదిక నాయకుల హెచ్చరిక




**పెద్దపల్లి టౌన్ మార్చి 22 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థిత్వంపై అధిష్టానం పునరాలోచన చేయాలని దళిత ఐక్య వేదిక పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి మామిడిపల్లి బాపయ్య మాదిగ శక్తి వ్యవస్థాపకులు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్నీ నాయకులు కోటగిరి పాపయ్య డిమాండ్ చేశారు ఈ మేరకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు రాష్ట్రంలో 80 లక్షలు పెద్దపల్లి పార్లమెంట్ పరిదిలో 3 లక్షల మంది మాదిగలున్నారని అన్నారు పెద్దపల్లి పార్లమెంట్ ఎస్సీ రిజర్వు స్థానంలో ధనికులు వ్యాపారులు వెంకట స్వామి కుటుంభానికి టికెట్లు ఇవ్వడం సరికాదన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలు కాంగ్రెస్ కు అండగా నిలిచి గెలుపులో కీలక పాత్ర పోషించిన మాదిగలను విస్మరిస్తే తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు కాంగ్రెస్ అధిష్టానం వంశీ అభ్యర్థిని మార్చి మాదిగలకు టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు మాదిగలకు టికెట్ ఇవ్వకుంటే త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు తామంతా మాదిగ అభ్యర్థిని స్వతంత్రంగా పెద్దపల్లి పార్లమెంట్ బరిలో నిలుపుతామని ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు ఈసమావేశంలో కల్లెపల్లి రవి తాళ్లపల్లి అంజయ్య కుమ్మరి శ్రీశైలం మోదుంపల్లి సందీప్ సందీప్ రాజేందర్ భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ డీ 86 రెగ్యులేటరీ వద్ద గుర్తు తెలియని మహిళ మృత దేహం లభ్యం

-చొప్పదండి లోని ఎస్సారెస్పీ ప్రధాన కాలువ లో
-డీ 86 రెగ్యులేటరీ (నీళ్లు విడిచే గేటు )వద్ద గుర్తు తెలియని మృత దేహం లభ్యం

**చొప్పదండి /కరీంనగర్, మార్చి 22 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి లోని ఎస్సారెస్పీ ప్రధాన కాలువ లో గుర్తు మహిళ తెలియని మృత దేహం లభ్యమయినది. చొప్పదండి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎస్సారెస్పీ కెనాల్ పై పని చేస్తున్న లస్కర్ పోలీసులకు ఇచ్చిన వివరాలలో లష్కర్ రోజు వారి డ్యూటీ లో భాగంగా శుక్రవారం రోజున అనగా మార్చి 22 వ తేదీన కేనాల్ పై నీటి ప్రవాహం చూసుకునే సమయం లో చొప్పదండి లోని మర్ల వాడ సమీపంలోని ఎస్సారెస్పీ ప్రధాన కేనాల్ పై డీ 86 హెడ్ రెగ్యులేటరీ ( డీ 86 కి నీళ్లు వదిలే గేటు వద్ద ) వద్ద చెత్తలో ఒక గుర్తు తెలియని మృత దేహం కనిపించినదని, ఆ యొక్క మృత దేహం మహిళ మృత దేహం గా వున్నదని తెలిపినాడు అని, ఇట్టి మృతి చెందిన మహిళ వయస్సు దాదాపు 30 నుంచి 40 సంవత్సరాలు ఉంటుందని, ఈ యొక్క శవం మొత్తం కుళ్ళిపోయి, ఉబ్బిపోయి ఉండి గుర్తు పట్టలేని స్థితిలో, కాళ్ళు, చేతులు ఊడిపోయి, మొహం మొత్తం ఉబ్బిపోయి అలాగే చర్మం మొత్తం ఊడిపోయి వున్నదని తెలిపాడు. ఇట్టి ఆడ మనిషి శవం పై మెరున్ రంగు డిజైన్ గల ఫుల్ టాప్,మెడలో గోధుమ రంగు చున్ని కలదని, అలాగే ఈయొక్కమృతి చెందిన ఆడ మనిషి దాదాపు వారం రోజుల కిందట కెనాల్ లో పడి మృతి చెందినట్లు కనిపిస్తుందని ఎస్సారెస్పీ లష్కర్ పోలీసులకు వివరించినట్లు చొప్పదండి పోలీసులు తెలిపారు.

## సీఎం రేవంత్‌ను కలిసిన వివేక్..

- వంశీకి టికెట్ కేటాయింపుపై కృతజ్ఞతలు



**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 22 అక్షరం న్యూస్:** పెద్దపల్లి ఎస్సీ రిజర్వుడు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణకు టికెట్ కేటాయించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి చెన్నూర్, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు వివేక్, వినోద్, వంశీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, పెద్దపల్లి బీజేపీ నాయకులు వునుకొండ శ్రీధర్ పటేల్, తదితరులు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపవాసం నుండి ఏమి తినొద్దు అని తండ్రి మందలించాడని మనస్థాపనతో ఆత్మహత్య





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 22/అక్షరం న్యూస్:** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి ఉపవాసం ఉంటుండగా తండ్రి అనుమానంతో ఏమీ తినవద్దు అని మందలించినందుకు మనస్థాపం చెంది క్షణికావేశంలో ఎండి షహజాద్ ఇంట్లోనే కారా?నా రూమ్లో చెన్నైతో వేరువేసుకొని ఆత్మహత్య పాల్పడ్డాడని వన్ టౌన్ పోలీసులు తెలిపారు. ఎండి తాజుద్దీన్ తండ్రి యూసఫ్,42 సంవత్సరాలు ముస్లిం గాంధీ నగర్ గోదావరిఖని నివాసుడుకు ఇద్దరు కొడుకులు సంతానం కలరు పెద్ద కొడుకు ఎండీ. శేహజాధ్,17 సంవత్సరాలు అనునతడు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు మొన్న రాసినాడు చిన్న కొడుకు అల్ నాలుగో తరగతి చదువుతున్నాడు ప్రస్తుతం రంజాన్ మాసం నడుస్తున్నందున శేహజాధ్ ఉపవాసం ఉండగా ఫిర్యాది అనుమానంతో ఏమి తినకు అని కోపం చేసినందుకు క్షనీకావేశంలో మధ్యాహ్నం మూడున్నర గంటల ప్రాంతంలో కారా?నా దగ్గర గల రూమ్ లో ఫ్యానుకు చున్నీతో ఉరివేసుకొని వేలాడుచుండగా శేహజాధ్ వెతుకుతున్న ఫిర్యాది అట్టి రూమ్లో వెళ్లి చూడగా ఉరికి వేలాడుచుండగా వెంటనే కిందికి దించి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లేసరికి చనిపోయినాడు అని గుర్తుపట్టి తండ్రి ఎండి తాజుద్దీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభిస్తున్నట్లు గోదావరిఖని వన్ టౌన్ ఎస్సై బి రవీందర్ తెలిపారు.

## అక్రమంగా సారాను తయారు చేస్తే చర్యలు తప్పవు...



**ఖమ్మం/ వైరా మార్చి 22 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా డిప్యూటి కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్, ఎక్సయి జ్జనార్ధన రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా మద్యపాన నిషేధ ఎక్సయిజ్ అధికారి జి.నాగేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో రూట్వాచ్లో కల్లూరు మండలంలోని రాళ్ళబంజార గ్రామానికి చెందిన వ్యక్తులు నాటుసారాయిని(గుడుంబా) తయారు చేసి తల్లాడ మండలంలోని మల్సూర్ తండా గ్రామానికి అక్రమంగా ద్విచ్రవాహనంపై సరఫరా చేస్తున్నారనే నమ్మకమైన సమాచారం మేరకు కల్లూరు మండలం నుండి తల్లాడ మండలానికి వెళ్ళే రోడ్డులో మాల్సూర్ తండా వద్ద రూట్వాచ్ నిర్వహించారు. ద్విచక్ర వాహనంతో పాటు 11 లీ.నాటుసారాయిని స్వాధీన పరచుకుని రాళ్లబంజార గ్రామానికి చెందిన కేలోత్.కృష్ణ, ధరావత్.రాము అనే ఇద్దరు వ్యక్తులపై చట్టప్రకారం కేసును నమోదు చేసి అనంతరం తల్లాడ మండల తహాశీల్దార్, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సీ ఐ.మమత తెలిపారు. వైరా ఎస్సైలు సాయిరాం, రతన్ ప్రసాద్ రెడ్డి, సిబ్బంది సీతారాం,రవి,నాగేశ్వర రావు, శ్రావణ్ లు పాల్గొన్నారు. నాటుసారాయిని (గుడుంబా) తయారు చేసిన, అమ్మిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కటిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైరా ఎక్సైజ్ తెలిపారు.

## సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ నాయకులు కొప్పురావూరి శబరినాథ్..



**ఖమ్మం/వైరా మార్చి 22 (అక్షరంన్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కార్పొరేషన్ పదవుల్లో వైరా కు చెందిన సీనియర్ కాంగ్రెస్ లీడర్ నాయుడు సత్యనారాయణను మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియచేసిన కొప్పురావూరి శబరినాథ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కార్పొరేషన్ పదవుల్లో వైరాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ లీడర్ నాయుడు సత్యనారాయణను గుర్తించి హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ కు చైర్మన్ గా నియమించడం అనేది చాలా ఆనంద కరమైన విషయం అని తెలిపారు. కష్టపడే వాడే వారికి ఎప్పటికైనా కాంగ్రెస్ పార్టీ లో సరైన న్యాయం జరుగుతుందని తెలియచేసారు. వైరాలో నాయుడు సత్యనారాయణుకు చైర్మన్ పదవి రావడానికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు తెలిపారు.

## పశువైద్య విశ్వవిద్యాలయంలో సుస్థిర పాడి పశువుల ఉత్పాదకత






**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 22/ అక్షరం న్యూస్ :** పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం, భారత జాతీయ ఉత్పాదక మండలి ఆధ్వర్యంలో సుస్థిర పాడి పశువుల ఉత్పాదకత పెంపొందించడానికి సమగ్ర పోషణ యాజమాన్య పద్ధతులు అనే కార్యక్రమంను నిర్వహించారు. ఈ విస్తరణ విద్యా సంస్థ రాజేంద్రనగర్ లో రాష్ట్ర స్థాయి సమావేశము చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆధార్ సిన్హా విశ్వవిద్యాలయ ఉపకులపతి, ముఖ్య కార్యదర్శి, పశుసంవర్ధక శాఖ తెలంగాణ అధ్యక్ష ఉపన్యాసం చేశారు. తెలంగాణలో రైతుల పాడి ఉత్పాదక, సుస్థిర పశువుత్పాదకత పెంపొందించడానికి సమీకృత వ్యవసాయ విధానాలను అవలంబించి నేల ఆరోగ్యము, పశువుల సంక్షేమము, అభివృద్ధికి తోడ్పడవచ్చునని తెలిపారు. మేనేజర్ ఇండియన్ పొటాష్ లిమిటెడ్ లోగమూర్తి, డాక్టర్ వెంకట శేషయ్య, ప్రొఫెసర్ తిరుపతి పశువైద్య విశ్వవిద్యాలయం, డా. ఆర్ఎంవీ ప్రసాద్, ప్రొఫెసర్ పశు వైద్య కళాశాల డాక్టర్ రఘునందన్, ఏం.జ్ఞాన ప్రకాష్, డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్



**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/మార్చి 22 అక్షరం న్యూస్:** నర్సంపేట పట్టణం సర్వాపురంలో ఎస్ పి ఎల్ ఎస్ ఈ ఎస్ ఓ ఎన్-2 ఆధ్వర్యంలో నర్సంపేట-చంద్రుగొండ గ్రామాల మధ్య జరుగుతున్న క్రికెట్ పోటీలకు టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించి టీం సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేసిన అనంతరం సర్వాపురం క్రికెట్ టీం సభ్యులకు టీషర్ట్స్ అందించిన పెండెం రామానంద్ క్రికెట్ పోటీలను ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ను శాలువాతో సత్కరించిన, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పు అశోక్, పున్నం నరసింహారెడ్డి,ధోని చేరాలు, ఎర్రబెల్లి సందీప్, కొప్పు గాంధీ, ఈదుల రమేష్, ఎడ్ల రాజేష్ గార్లు. ఎస్ పి ఎల్ ఎస్ ఈ ఎస్ ఓ ఎన్ -2 ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ యువత చేతిలోనే ఉందని యువత సన్మార్గంలో నడవాలని కోరారు, చెడు వ్యాసనాలకు బానిస కాకుండా యువత శారీరకంగా మానసికంగా దృడంగా ఉండడానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, కోల చరణ్ రాజ్, బిట్ల మనోహర్, అప్పాల శ్రీకాంత్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫిక్, కొప్పు మహేష్, లాక్క విక్రమ్, పరికిరాల సాయి విక్రమ్, ఈదుల శీను, ఎడ్ల మధు, మైదం రాకేష్, మేడం కుమార్, పున్నం రాజు, సాకేత్, ప్రశాంత్, కుమార్, అనిల్, సాగర్, వరుణ్, రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## 42 డివిజన్లో వివిధ రోడ్డు డ్రైనేజీలను పరిశీలించిన ఎమ్మెల్యే





- కాంగ్రెస్ పాలన ప్రజా పాలన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరుగుతుంది ధైర్యంగా ఉండండి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.
- ఎన్నికల సమయంలో ఇక్కడున్న ప్రజల ఇబ్బందులు గమనించి వారికీ రోడ్డు వేయించడం జరుగుతుంది.
- ఈ పాలన ప్రజా పాలన

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 22/అక్షరం న్యూస్:** రామగుండం నగర పాలక స్థానిక 42 డివిజన్లో వివిధ రోడ్లు డ్రైనేజీలను శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ డ్రైనేజ్ పరిశీలించారు. అక్కడున్న డివిజన్ ప్రజలని అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలు తొందర్లోనే తీరుస్తామని చెప్పాడు. రోడ్లు డ్రైనేజీ సమస్యలు తీరుస్తామన్నాడు ఎన్నికల సమయంలో ఇక్కడున్న ప్రజల ఇబ్బందులు గమనించి వారికి రోడ్డు కచ్చితంగా తొందరలోనే వేయిస్తానని హామీ ఇచ్చిన విధంగా రోడ్డు పనులుప్రారంభించామని అన్నారు.డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న డివిజన్ కార్పొరేటర్,డివిజన్ ప్రెసిడెంట్ దృష్టికి తీసుకొని వెళ్ళండి. రామగుండం నగర మేయర్ ప్రథమ పౌరుడు డాక్టర్ బంగి అనిల్ కుమార్ స్థానిక 42 డివిజన్ కార్పొరేటర్ బాల రాజ్ కుమార్, 42వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీర్తి నాగరాజు, డివిజన్ ఇంచార్జ్ ఆడెపు దశరథం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు మరియు 42వ డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ జెండా ఎగురవేస్తాం

- కాంగ్రెస్ తీరు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు
బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: యెర్రా కామేష్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.22/అక్షరం న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ లో బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) జెండా ఎగురవేస్తామని ఆపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ధీమా వ్యక్తంచేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో మూడు జనరల్ అసెంబ్లీ స్థానాల్లో అగ్రవర్ణాల వారే గెలుపొందారని. అన్ని పార్టీలు అగ్రవర్ణాల వారికే టికెట్లు కేటాయిస్తున్నారని ,ఒక్క బీఎస్పీ మాత్రమే జనరల్ స్థానాల్లో బీసీ, ఎస్సీ లకు టికేట్లు కేటాయించిందని గుర్తుచేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో భర్త రాజకీయాల్లో ఉంటే భార్యకు, అన్న మంత్రిగా ఉంటే తమ్ముడికి టికెట్, తండ్రి మంత్రిగా ఉంటే తనయుడికి టికెట్ కోసం చేస్తున్న ప్రయత్నాలను బహుజన సమాజం గమనించాలన్నారు. మనం వుంటున్నది రాచరికంలో కాదని ప్రజాస్వామ్యం అని కులాలు, మతాలకు సమాన అవకాశాలు ఇవ్వాలని కానీ అందుకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిదన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు దాటినా ఇంకా కుటుంబ పాలన కొనసాగుతుందని ,ఇది కాంగ్రెస్ పార్టీకే నష్టమని జనాభాలో 90 శాతానికి పైగా ఉన్న బహుజనులకు రాజ్యాధికారం దక్కాలంటే బీఎస్పీ తోనే సాధ్యమని రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ పార్టీని గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ నాగుల రవికుమార్, వంగా రవిశంకర్, కొండ విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ జెన్కో ఇంటర్ ప్రాజెక్ట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం

- క్రీడాకారులకు యాజమాన్యం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంది చీఫ్ ఇంజనీర్ : పి.వెంకటేశ్వరరావు
- వాలీబాల్ మరియు లాన్ టెన్నిస్ సత్తా చాటిన కేటిపిఎస్ , కెటిపిపి,బిటిపిఎస్ జట్లు




**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మార్చి.22 / అక్షరం న్యూస్:** క్రీడాకారులకు యాజమాన్యం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని కేటిపిఎస్ 7వ దశ చీఫ్ ఇంజనీర్ పి.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కేటిపిఎస్ స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న టీఎస్ జెన్కో రాష్ట్ర స్థాయి ఇంటర్ ప్రాజెక్ట్ వాలీబాల్ మరియు లాన్ టెన్నిస్ టోర్నమెంట్ లో వాలీబాల్ విభాగంలో కెటిపిపి క్రీడాకారులు మీదటి బహుమతి, కేటిపిఎస్ 5,6 వదశల క్రీడాకారులు 2వ బహుమతి, కేటిపిఎస్ 7వదశ క్రీడాకారులు 3వ బహుమతి ,బిటిపిఎస్ 4వ బహుమతి గెలుచుకున్నారు. అలాగే లాన్ టెన్నిన్ లో కూడా కేటిపిఎస్ 7వదశ మొదటి బహుమతి , కేటిపిఎస్ 5,6వదశ రెండవ బహుమతి, కెటిపిపి మూడవ మాహుమతి ,బిటిపిఎస్ 4వ బహుమతి గెలుపొందారు. టెన్నిస్ సింగిల్స్ డబుల్స్ లో కూడా కేటిపిఎస్ ,వైటీపీఎస్ క్రీడాకారులు ప్రతిభ కనబరుస్తూ విజయాలు నమోదు చేశారు. ఈసందర్భంగా గెలుపొందిన జట్లకు కేటిపిఎస్ 7వ దశ చీఫ్ ఇంజనీర్ పి.వెంకటేశ్వరరావు బహుమతులను ప్రధానం చేశారు. ఈసందర్భంగా చీఫ్ ఇంజనీర్ మాట్లాడుతూ ఇంటర్ ప్రాజెక్టు టోర్నమెంట్లో విజయం సాధించిన ఆయా కంపెనీల క్రీడాకారులను అభినందించారు. రాష్ట్రస్థాయితో పాటు జాతీయస్థాయిలో కూడా క్రీడాకారులు ట్రోఫీలను కైవసం చేసుకోవాలని కోరారు. క్రీడాకారులకు యాజమాన్యం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో కేటిపిఎస్ స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యులు ఎస్.లోహితానంద్, ఎస్.ఈ సివిల్ గేమ్స్ సెక్రెటరీ వై.వెంకటేశ్వర్లు , టి.వీరస్వామి, కె.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకోవాలి







**- ఎన్నికల కోడ్ అమలు దృశ్యా చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు డిఎస్పీ : అబ్దుల్ రెహమాన్**
**- నిష్పక్షపాతంగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఎన్నికల విధులను నిర్వహించాలి ట్రైనీ ఐపీఎస్ : విక్రాంత్ సింగ్**
**- కొత్తగూడెం పోలీసుల ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు ఫ్లాగ్ మార్చ్**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.22/ అక్షరం న్యూస్:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు కొత్తగూడెం పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పారా మిలిటరీ బలగాలతో కలిసి పట్టణంలోని లక్ష్మీదేవిపల్లి, సూపర్ బజార్ మరియు బస్టాండ్ మీదుగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు ఫ్లాగ్ మార్చ్ సాగింది. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్ సింగ్, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ మరియు సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ సూచించిన నిబంధనల ప్రకారం పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహిస్తారని తెలియజేశారు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజలకు భరోసా కల్పించడంలో భాగంగానే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ మాట్లాడుతూ

రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అక్రమ మద్యం, నగదు రవాణాకు సంబంధించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

# భారత రాష్ట్ర సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం



**ఓదెల/ పెద్దపల్లి మార్చి 22 (అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో భారత రాష్ట్ర సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మరియు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తల తప్పిదం కొట్టొచ్చినట్టు కనబడిందని ఎవరికి వారే యమునా తీరు గ వ్యవహరించడం వల్లనే పార్టీకి తీరని నష్టం జరిగిందని అలాంటి పరిస్థితులు రాకుండా ప్రతి కార్యకర్త జాగ్రత్తగా వ్యవహరించి మళ్లీ పార్టీ పూర్వ వైభవం తీసుకురావాలని అదేవిధంగా
ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యే ప్రజలకు ఏం వరగబెడుతున్నారో చూస్తున్నామని అదేవిధంగా మీరు అధికారంలోకి రాగానే నీళ్లు రాకపోయే పెన్షన్లు రాకపోయే రైతుబంధు రాకపోయే కరెంటు సరియైన టైం కు రావడం లేదు ఈ విషయాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకుపోయి. ప్రజలను చైతన్యవంతులు చేసి మళ్లీ బిఆర్ఎస్ పార్టీని బతికించాలని అన్నారు అదేవిధంగా గతంలో చేసిన పొరపాటుకు మన అంగీలు చినిగిపోయాయని ఈసారి అదే తప్పు చేస్తే ఉన్న లాగులు కూడా ఊసిపోతాయని అన్నారు
కొంతమంది నాయకులు సరియైన టైంలో పనిచేయకపోగా ఎదుటి వ్యక్తిపై చులకన భావం ప్రదర్శించడం వల్ల ఇలాంటి పరిస్థితి ఏర్పడ్డది. అన్నారు భవిష్యత్తులో ఇలానే వ్యవహరిస్తే మనలను మనం రక్షించుకోలేమని ప్రతి కార్యకర్త ఒక సైనికుడై ప్రతి అంశాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతం చేయాలని అన్నారు
ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకొని పని చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ
కార్యకర్తలు అందరూ సమిష్టి కృషితో పార్టీ ని కాపాడి మళ్లీ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు అదేవిధంగా కెసిఆర్ నాయకత్వంలో గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేసిన ఘనత మనదని అదేవిధంగా ప్రతి సంవత్సరం 2 .70 కోట్ల మొక్కలను పెట్టి రాష్ట్రమంతా పచ్చదనంతో నింపిన ఘనత కెసిఆర్ ప్రభుత్వాన్ని అదేవిధంగా గోదావరి నదిలో ప్రవహిస్తున్న నీరును ఒడిసిపట్టి తెలంగాణ నలుమూలల కు నీరు అందించి ఒక్క పంటకు మూడు కోట్ల 28 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం పంట పండించడానికి సహకారం అందించామని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెన్షన్లు సరియైన టైం కు రావడం లేదని ఆడపిల్లలకు దసరా పండుగ అందించే చీరలను ఇప్పటివరకు ఆర్డర్ ఇవ్వలేదని అదేవిధంగా చివరి ఆయకట్టుకు నీరు అందక పంటలు ఎండుతున్నాయని ఆసరా పెన్షన్స్ పడడం లేదని ఉద్యోగ భృతి ఇవ్వడం లేదు మరి ఇంకా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీ తోటి ఎంపీగా గెలిపించాలని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే వారు మళ్ళీ విదేశాలకు వెళ్లిపోతారు తప్ప అభివృద్ధి జరగదని మరి పదవులన్నీ వాళ్ళింట్లోనే ఉంటే ఇతరులకు అవకాశం వద్ద అని నిలదీశారు ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేసి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేణుకాదేవి వైస్ ఎంపీపీ జీల తిరుపతి జడ్పిటిసి గంట రాములు ఆళ్ల రాజిరెడ్డి ఐరెడ్డి వెంకటరెడ్డి కనకి రెడ్డి సతీష్ శ్రీకాంత్ గౌడ్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఉపసర్పంచ్ ఎంపీటీసీలు వార్డు సభ్యులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొన్ని నెలలుగా జీతాలు రాని పారిశుద్ధ కార్మికులు



**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ మార్చి 22 అక్షరం న్యూస్:** ఖానాపురం మండలం అన్నమో రామచంద్ర అంటూ వీధిన పడిన పంచాయితీ పారిశుద్ధ కార్మికుల కుటుంబాలు రెక్కడితే తే కానీ డొక్కాడని వైనం గత కొన్ని నెలలుగా జీతాలు రాని పంచాయతీ పారిశు ద్ధ కార్మికులు అనునిత్యం గ్రామాలలో పంచాయతీ కార్మికులు చేపడుతున్న ప్రజా ఆరోగ్యమే పరమవదిగా జీవితం కొనసాగిస్తున్న కార్మికులు వేతనాలు రాక గత కొన్ని నెలలుగా దుర్భర జీవితం అనుభవిస్తున్నారు. గత ప్రభుత్వం పంచాయతీ కార్మికులను మల్టీపర్పస్ వర్కర్లుగా గుర్తించి, వేతనం సవరణ చేసి నెలనెలా జీతాలు అందించడంలో విఫలమైంది. అనునిత్యం గ్రామాలలో ఉండే చెత్తాచెదారంతో పాటు డ్రైనేజీలను శుభ్రం చేసి ప్రజల మధ్య ఉంటున్న పంచాయతీ పారిశుద్ధ కార్మికుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూడడం బాధాకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాకు వేతనాలు నెలనెలా ఎందుకు ఇవ్వడం లేదు, మేము ప్రభుత్వ ఉద్యోగుల%శీ% కాదా అని నిరసన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ సంబంధిత శాఖ అధికారులకు, ప్రభుత్వం దృష్టికి తెలియచేయాలని పంచాయతీ పారిశు ద్ధ కార్మికులు వేడుకుంటున్నారు .

# పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ గౌతమ్







**ఖమ్మం/ తల్లాడ మార్చి 22 (అక్షరంన్యూస్):** పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతుల కల్పన చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఈశ్వరమాదారం, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, రాజుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పెరికసింగారం మండల ప్రాథమిక పాఠశాల, జుజ్జులరావుపేట మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేనిచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమున్నచోట పెయింటింగ్ వేయాలని, టాయిలెట్లలో రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు సరిపోను వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. భద్రతాపరంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాలకు వెంటనే కాంపౌండ్ వాల్ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. స్వీప్ కార్యాచరణ లో భాగంగా కాంపౌండ్ గోడలపై ఓటరు అవగాహనకు సంబంధించి నినాదాలు వ్రాయించాలన్నారు. భద్రత పరంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల విధుల సిబ్బందికి వసతికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రజలకు పాఠశాలను చూడగానే, ఇందులో పోలింగ్ కేంద్రం ఉన్నదనే ప్రత్యేకత కనిపించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఇఇ వెంకట్ రెడ్డి, కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి , తహసీల్దార్ సురేష్, మండల విద్యాధికారి, అధికారులు తదితరులు ఉన్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ-2024

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 22/ అక్షరం న్యూస్ :** మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డిని డా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకకు హాజరు కావాలని రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు ఆయనను వారు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలకు తన వంతు సహకరిస్తానని వివరించారు. ఆహ్వానించిన వారిలో జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు పచ్చ నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం, కోశాధికారి రగడంపల్లి శ్రావణ్, వ్యవస్థాప అధ్యక్షుడు పోయిల జీవన్ దాస్, మాజీ అధ్యక్షులు టి ఆర్ శ్రీరాములు, గోల్కొండ రాజు కుమార్, పంబాల రాజు, పలుగు చెరువు మహేష్, కోరని దయానంద్, బాబురావు, ప్రీతమ్ రాజ్, జాన్ పాల్, కోరని మహాత్మా, బచ్చుల మహేష్, దాసరి రమేష్, జంగయ్య, గోల్కొండ ఉపేందర్, బర్ల సుమన్, ఎడ్లకాడి చంద్ర శేకర్, గౌతమ్, లక్ష్మీ, రమేష్ గుంటి, బెంజమిన్ తదితరులు ఉన్నారు.

## మణికొండ మున్సిపాలిటీలో బీజేపీ కోర్ కమిటీ సమావేశం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 22/ అక్షరం న్యూస్ :** మణికొండ మున్సిపాలిటీ బీజేపీ కోర్ కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశం మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు సీ.బీరప్ప ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సెంట్రల్ ఇంచార్జ్ టి.అంజన్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. బిజెపి మున్సిపాలిటీ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. వివిధ మోర్చా కమిటీలను బలోపేతం చేయాలన్నారు. బూత్ కమిటీలను బలోపేతం చేయడం ద్వారా స్థానికంగా బీజేపీ బలోపేతం చేయడం ద్వారా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ విజయం ఖాయమన్నారు. బిజెపి మున్సిపాలిటీ విస్తృత స్థాయి సమావేశం గురించి, బూత్ వారీగా లాబార్తి సంపర్క్ అభియాన్ గురించి, ప్రతి బూత్ లో కొత్త ఓటర్ల నమోదు గురించి చర్చించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బిజెపి ఇన్చార్జిలుగా వై.శ్రీధర్, జోగి రవి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కే.నరేందర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు పి.సత్యనారాయణ, కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి, వందన, శ్వేత, కో ఆప్షన్ మెంబర్ సిద్ధప్ప, లక్ష్మీ, జిల్లా నాయకులు ఎం.రాఘవ రెడ్డి, సిహెచ్ ఇందిరా, మణికొండ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శిలు కే. నర్సయ్య చారి, కే.శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నడిగడ్డ నామినేటెడ్ పోస్ట్ కు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మార్చి22/అక్షరం న్యూస్:** మండల పరిధిలో శుక్రవారం ఉదయం 11 గంటలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని శుక్రవారం ఉదయం తన నివాసంలో సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలుస్తూ గత వారం రోజుల కిందట వచ్చినటువంటి కార్పొరేషన్ చైర్మన్ల విషయంలో నడిగడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎవరికి రాకపోవడాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఈ విషయంలో నేను ముఖ్యమంత్రి తో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నడిగడ్డలో కాంగ్రెస్ పార్టీ తరఫున గత ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ప్రజల కోసం ప్రశ్నిస్తూ నడిగడ్డ ప్రజల గొంతుకగా పనిచేయడం జరిగింది నడిగడ్డ ఒక బీసీ బిడ్డగా ప్రజా ప్రతినిధిగా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అర్నిసలు పనిచేసినటువంటి నాయకుడిగా గతంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర ఓబిసి కార్యదర్శిగా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా కొనసాగుతున్న నాకు కార్పొరేషన్ చైర్మన్ గా ఒక అవకాశాన్ని కల్పించాలని సంపత్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి రేవంత్ రెడ్డి ని కలిసి విన్నవించుకోవడం జరిగింది. ఇందుకు సానుకూలంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ వందకి 100 శాతం అవకాశం నడిగడ్డ నాయకులకు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## ఎన్టిపిసి రామగుండంలో ఘనంగా జరిగిన ప్రపంచ నీటి దినోత్సవం









**జ్యోతి నగర్ మార్చ్ 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్టిపిసి రామగుండంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. టౌన్ షిప్ లోని కాకతీయ ఫంక్షన్ హాల్ నుంచి మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ ప్రభాత నడకను రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజాన్ పండుగ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, సిఐఎస్ఎఫ్ జవాన్లు పాఠశాల పిల్లలు ఉన్నారు. నీటిని సంరక్షిస్తామని హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రపంచ నీటి సంక్షోభంపై అభిప్రాయాన్ని తెలియజేస్తూ విద్యార్థులు స్కిట్ ప్రదర్శించారు. ఒక వారం వేడుకలో కుటుంబాలకు క్విజ్ పోటీలతో పాటు పిల్లలకు డ్రాయింగ్ పోటీలతో సహా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. డాక్టర్ ప్రియా.కె.ఎల్ ద్వారా “నీటి నాణ్యత నిర్వహణ వ్యూహాల పాత్ర” అనే అంశంపై జ్యోతివాణి సెషన్ కూడా నిర్వహించబడింది.

## షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఆన్ లైన్ కౌన్సెలింగ్...




**ఖమ్మం/ తల్లాడ మార్చి 22 (అక్షరంన్యూస్):** సమాజంలో ప్రతి మహిళను గౌరవించాలని రాష్ట్ర మహిళా భద్రతా విభాగం (షీటీమ్) ఆధ్వర్యంలో సైకాలజిస్ట్ డాక్టర్ గీతా చల్లా అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలను వివిధ పద్ధతుల్లో వేధించిన బాధ్యులను గుర్తించి, వారికి రాష్ట్ర మహిళా భద్రత విభాగం ప్రధాన కార్యాలయం (షీ టీమ్స్) నుంచి ఆన్ లైన్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ గీతా చల్లా పాల్గొని బాధ్యులతో కొన్ని ప్రయోగాత్మక విధానాలను అవలంబిస్తూ తప్పును తెలుసుకొని వారిలో మార్పు వచ్చేలా చేశారు.మార్పు మీ నుండే మొదలుకావాలని హితవు పలికారు.తప్పిదాలు చేసిన బాధ్యుల్లో మార్పు తీసుకొచ్చే ఉద్దేశంతో ఈ ఆన్ లైన్ కౌన్సెలింగ్‌ను చేపట్టామని తెలిపారు. బాధ్యులు ఒకటి గుర్తెరగాలని మీరు చేసిన తప్పిదాలే రేపు మీ కుటుంబంలోని మహిళలకు కూడా జరిగే అవకాశం ఉంటుందని గ్రహించాలన్నారు. బాధ్యులందరు ఇక మీదట జాగ్రత్తగా మసలుకోవాలని సూచించారు. బాధ్యుల తల్లిదండ్రులు కూడా ఈ కౌన్సెలింగ్‌లో పలు సూచనలు చేశారు. పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, బాధ్యుల్లో మార్పునకు కొన్ని సూత్రాలు ఈసందర్భంగా చెప్పారు. కార్యక్రమంలో ఖమ్మం నుండి సిఐ అంజలి, షీటీమ్ బృందం పాల్గొన్నారు.

## శాతవాహన యూనివర్సిటీ స్థాయి పోటీలో గాయత్రి విద్యార్థులు



**పెద్దపల్లి టౌన్ మార్చి 22 అక్షరం న్యూస్:** శాతవాహన యూనివర్సిటీ కామర్స్ బిజినెస్ మేనేజ్మెంట్ బిల్డింగ్ ఆవరణలో గురువారం రోజున నిర్వహించిన యూనివర్సిటీ స్థాయి మేనేజ్మెంట్ మీట్ శాతవాహన ఆరోహణ 2024 లో బిబిఎ విద్యార్థులు పాల్గొన్నారు దీనిలో బిబిఎ సెకండ్ సెమ్ విద్యార్థులు పి.అంజలి జి.కావ్య ఎం.రవిత్రేనీ పి.మౌనిక జే.రోహిత ఆడ్ మేకింగ్ లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ గాయత్రి కళాశాలలో చదివే విద్యార్థులకు విద్యతోపాటు అన్ని రంగాలలో ప్రావీణ్యం కల్పిస్తున్నామని తెలియజేస్తూ గెలుపొందిన విద్యార్థులను అభినందించడం జరిగింది అదే విదంగా కళాశాల ప్రిన్సిపల్ జే.రవీందర్ మరియు లెక్చరర్స్ విద్యార్థులను అభినందించడం జరిగింది.

## బిజెపి దళితమోర్చా పార్లమెంటు సహ ఇంచార్జీగా పల్లె



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి22 అక్షరం న్యూస్:** భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా పెద్దపల్లి పార్లమెంటు సహ ఇంచార్జీగా పల్లె సదానందం ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి డాక్టర్ బి.ఉమాశంకర్ నియామక ఉత్తర్వులు శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ, 30యేళ్ళుగా నిబద్దతతో, పార్టీ సిద్దాంతానికి కట్టుబడి పనిచేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థి దశలో ఏబివిపిలో, యువకుడిగా బిజెవైఎం విభాగంలో చురుకుగా వ్యవహరించి, పార్టీ ఇచ్చిన అన్ని పిలుపులను విజయవంతం చేయడంలో కృషి చేసినట్లు వివరించారు. తను చేసిన సేవలను గుర్తించి కీలక బాధ్యలు అప్పగించడం పట్ల సదానందం ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గాన్ని కైవసం చేసుకునేలా దూసుకుపోతామని ధీమ వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని దళితజాతి ఓట్లను బిజెపి కమలంపువ్వు గుర్తుపై వేయించేలా పాటుపడుతామని తెలిపారు. కాగా, తన నియామకానికి సహకరించిన జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, దళితమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బాల్ రెడ్డి, తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటు దేశ భవిష్యత్‌ను మార్చుతుంది..

- అందె సదానందం



**జ్యోతి నగర్ మార్చ్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** నెహ్రూ యువక కేంద్ర పెద్దపల్లి ఆధ్వర్యంలో జరుగుతున్న "జాతీయ ఓటర్ అవగాహన"కార్యక్రమం లో భాగంగా శుక్రవారం సంకల్ప యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహణలో స్థానిక ట్రినిటి కళాశాల లో కే. యాదవ రాజు అధ్యక్షతన ఓటరు చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు అందె సదానందం, విశిష్ట అతిధి దేవి లక్ష్మి నర్సయ్య సామజిక వేత్త, జేసీఐ మెంబెర్ ఎండి థాజుద్దీన్ , ఎన్ ఎస్ ఎస అధికారి సాయి శ్రీ సెక్రటరీ సంకల్ప సంస్థ, విద్యార్థులు, యువత పాల్గొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఓటు యొక్క విలువ ఎంతో గొప్పదని, ప్రజల అభివృద్ధి దేశాభివృద్ధి కాంక్షించేదే ఓటు అని, ఓటు ద్వారా మనకు నచ్చిన వ్యక్తిని ఎన్నుకొనే అవకాశం కల్పించిన రాజ్యాంగం ఎంతో గొప్పదని, అంది సదానందం అన్నారు. అందుకు ప్రతి ఒక్క ఓటరు స్వార్ధనికి, ప్రలోబాలకు లొంగక ఓటు వేసే నిజాయితీ పరులను ఎన్నుకుంటే ప్రజలకు బాగుంటుంది. ప్రజాస్వామ్యం కలకాలం వర్ధిల్లుతుందని చెప్పారు. అందరు సమాజ చైతన్యం కోసం కృషి చేసి ప్రజలను 100%ఓటింగులో పాల్గొనేలా చేసే భాధ్యత యువతదేనని సందేశమిచ్చారు, అనంతరం దేశ స్వాతంత్రమ్ కోసం అసువులు భాసిన ధీరకిషోరాలు సరదార్ భగత్సింగ్, రాజ్ సర్, సుఖ్దేవుల 93వ వర్ధంతి సందర్బంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు.

## ఉద్యోగులకు క్వాటర్స్ కేటాయింపు కొరకు కౌన్సిలింగ్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 22 అక్షరం న్యూస్:** రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు ఆదేశాల మేరకు రామగుండం-3 అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కొరకు శుక్రవారము సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 183 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 91 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 32 మంది ఉద్యోగులు హాజరై , 27 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే అలాట్మెంట్ లెటర్స్ ఇస్తామని ఆర్.జీ -3 ఎస్.ఓ.టు.జి,ఎం జీ. రఘుపతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, డివై.పి.ఎం. గుర్రం శ్రీహరి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ ఎం.రామచంద్రరెడ్డి , ఐ.ఎన్.టి యు.సి. ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి తోపాటు క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సమృద్ధిగా త్రాగునీటి సరఫరా జరిగేలా పటిష్ట కార్యాచరణ



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- క్షేత్రస్థాయిలో వాస్తవిక పరిస్థితుల నివేదికను మంగళవారం సాయంత్రం నాటికి అందించాలి
- అవసరమైన పనులను వారం రోజులలో ప్రారంభించాలి
- ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ వార్డులలో ఒక ప్రత్యేక అధికారిని త్రాగునీటి కోసం కేటాయింపు
- రాబోయే వేసవికాలంలో త్రాగునీటి సరఫరాపై మండల, మున్సిపల్, సంభందిత శాఖల అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి-22 అక్షరం న్యూస్ :** రాబోయే వేసవి కాలంలో సమృద్ధిగా త్రాగునీరు అందించే విధంగా పటిష్ట కార్యాచరణ రూపొందించి దాని అమలుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరెట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి రాబోయే వేసవికాలంలో త్రాగునీటి సరఫరాపై మండల, మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి రాబోయే ఎండాకాలం దృష్ట్యా త్రాగునీటి సరఫరా పకడ్బందీగా ఉండేలా చూడాలని, చిన్న ఇబ్బంది ఎదురైనా సమస్య తీవ్రత ఎక్కువ చూపే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, పక్కా ప్రణాళికతో మనం చర్యలు తీసుకుంటే ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటి సరఫరా చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉన్న ప్రతి వార్డు, మున్సిపల్ వార్డులు, చివరి హ్యాబిటేషన్ వరకు త్రాగునీటి పరిస్థితిపై మండల ప్రత్యేక అధికారులు, మండల పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమీషనర్లు క్షేత్ర స్థాయిలోపర్యటించి వాస్తవిక నివేదికను మంగళవారం సాయంత్రం నాటికి అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామం, ప్రతి బస్తి, ప్రతి మున్సిపల్ వార్డులో త్రాగునీటి సరఫరా ప్రణాళికలు రూపొందించుకోవాలని, నీటి లీకేజీలను ఎప్పటికప్పుడు నియంత్రించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. త్రాగునీటి సరఫరా హెడ్ డిస్ట్రిబ్యూటర్ ఇంట్రా స్థాయిలో నీటి లెవల్ ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఏదైనా సమస్య అయితే సకాలంలో స్పందించి వాటిని త్వరగా పరిష్కరించేలా చూడాలని అన్నారు. జిల్లాలో త్రాగునీటి సరఫరా కోసం స్థానిక సంస్థలు గ్రామ పంచాయతీల వద్ద అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకొని అవసరమైన పనులను వెంటనే చేపట్టాలని, స్థానిక సంస్థల పరిధిలో చేయు పనుల కోసం ఎన్నికల ప్రవర్తన నియమావళి అడ్డు రాదని కలెక్టర్ తెలిపారు. అందుబాటులో ఉన్న నిధులతో చేపట్టే పనులు వారం రోజులలో గ్రౌండ్ అయ్యే విధంగా చూడాలని , నిధులు అందుబాటులో లేనిపక్షంలో సదరు పనుల వివరాలు ప్రతిపాదనలు సమర్పిస్తే అవసరమైన నిధులు సర్దుబాటు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీలలో ప్రతి వార్డుకు ఒక ప్రత్యేక అధికారిని కేటాయిస్తూ నీటి సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలని, ప్రతి రోజు త్రాగునీటి సరఫరాపై సమీక్షిస్తూ, నీటి సమస్య ఉత్పన్నమైన చోట సంబంధిత అధికారితో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. త్రాగునీటి సరఫరాపై ఎప్పటికప్పుడు స్థానిక సంస్థల కలెక్టర్ అధ్యక్షతన రివ్యూ సమావేశాలు జరుగుతాయని, త్రాగునీటి సమస్యలపై ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎక్కడ ఎలాంటి ఇబ్బంది జరిగిన అందులో సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే వేసవిలో ప్రణాళికాబద్ధంగా నీటి సరఫరా చేపట్టాలని, నీటి వృధాను అరికట్టాలని, నీటి లీకేజీలను సత్వరమే పరిష్కరిస్తూ చర్యలు తీసుకోవాలని, అవకాశం ఉన్నచోట హ్యాండ్ పంపులు, నీటి సరఫరా మోటార్లను పునరుద్ధరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మండలాల వారీగా త్రాగునీటి సరఫరా స్థితిగతులపై మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో., జిల్లా పంచాయతీ అధికారి, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యూ ఎస్., పబ్లిక్ హెల్త్ ఈ.ఈలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, డి.ఈ.ఈలు, డివిజనల్ పంచాయత్ అధికారులు, ఎం.పి. ఓలు, ఏ.ఈ.ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పోస్టు వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలి..

- జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్



**ఖమ్మం /తల్లాడ మార్చి 22 (అక్షరంన్యూస్):** చెక్‌పోస్ట్‌ల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. లోకసభ సాధారణ ఎన్నికల సందర్భంగా కూసుమంచి మండలం నాయకన్ గూడెం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను శుక్రవారం కలెక్టర్ తనిఖీ చేశారు. చెక్ పోస్టు ఏర్పాట్లు, వాహనాల తనిఖీ రిజిష్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తణిఖీలు నిర్వహించాలని, నగదు, మద్యం రవాణాను నియంత్రించాలని అన్నారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణ, ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. వాహనాల తనిఖీ సంబంధించి రిజిస్టర్ లో ఏ వాహనం, నెంబరు, సమయం నమోదు చేయాలన్నారు. ప్రతి చెక్ పోస్ట్ లో వీడియోగ్రఫీ కి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అప్రమత్తంగా వుంటూ, 24 గంటల పటిష్ట నిఘా పెట్టాలని ఆయన అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఇఇ వెంకట్ రెడ్డి, కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి , తహసీల్దార్ సురేష్, అధికారులు తదితరులు ఉన్నారు.







# బాలపేటలో హెల్త్ క్యాంప్ ...



**ఖమ్మం/ తల్లాడ మార్చి 22 (అక్షరంన్యూస్):** తల్లాడ మండల పరిధిలోని బాలపేట గ్రామంలో శుక్రవారం జిల్లా టీబీ నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు, డాక్టర్ ఐ రత్న మనోహర్ ఆధ్వర్యంలో బాలపేట గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ క్యాంపుకు వృద్ధులు డయాబెటిక్, బిపి ,పరీక్షలు నిర్వహించి బాలపేట గ్రామ ప్రజలకు టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లె దావకాన డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రపంచ టీబీ నిర్మూలన దినోత్సవం మార్చి 24 జరుపుకుంటాము కావున 2025 కల్లా టీబీ రహిత తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రతి ఒక్కరూ టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండి స్వచ్ఛందంగా ముందుకొచ్చి టీబీ వ్యాధి లక్షణాలున్న వారు ప్రతి ఒక్కరు కల్లెపరీక్షలు చేయించుకోవాలి అని తెలియజేశారు. టిబి వ్యాధి లక్షణాలు రెండు వారాలపై పడి దగ్గుజ్వరం రావడం రాత్రి సమయంలో చెమటలు పట్టడం ఆకలి లేకపోవడం బరువు తగ్గడంఈ లక్షణాలు కనిపించినట్లయితే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ నివారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు గురించి తెలియజేశారు. ఈ టీబీ వ్యాధికి సంబంధించిన మందులు పరీక్షలు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్, హెల్త్ సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య, టిబి చికిత్స సూపర్వైజర్ వై సురేష్, పంచాయతీ సెక్రెటరీ మహేష్, హెల్త్ అసిస్టెంట్ అమృత రాజు, ఎల్ టి కృష్ణ, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

# లే-అవుట్ల అనుమతులను నిర్ణీతగడువులోగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలి..



- జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

**ఖమ్మం /తల్లాడ మార్చి 22 (అక్షరంన్యూస్):** టిఎస్ బిపాస్ విధానం ద్వారా నిర్మాణ అనుమతులు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నిర్ణీత సమయంలోగా ఆమోదించడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి, కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం (13) దరఖాస్తులను పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన దరఖాస్తులను కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో లే-అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ, విద్యుత్, ఇర్రిగేషన్, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయి స్థల పరిశీలన చేసిన మీదట 21 రోజుల లోపు అనుమతులను జారీచేయాలని, తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అన్నారు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని మొక్కలు నాటాలన్నారు. లేఅవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్దంగా సమగ్ర ప్రణాళికబద్దంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ లు మయాంక్ సింగ్, యువరాజ్, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జెడ్పి సిఇఓ వినోద్, డిటిసిపిఓ ప్రసాద్, టిపిఓ వికాస్, రెవిన్యూ, ఇర్రిగేషన్, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609